నిరంకుశోపాఖ్యానము

కందుకూరు. రుద్రయకవిప్రణీతము.

CHECKED - 1.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1925.

All Rights Reserved.

శ్రీ [illegible] ISSUED

నిరంకుశోపాఖ్యానము

కందుకూరు. రుద్రయకవిప్రణీతము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1925.

All Rights Reserved.

Printed at the
"VAVILLA" PRESS, Tondiarpet,
Madras—1925.

పీఠిక.

ఈనిరంకుశోపాఖ్యానము రచించినమహాకవి రుద్రయ్య. స్వర్ణకారుఁడు (కమసాలి), ఇంటిపేరు కందుకూరివారు. ఇతనితండ్రి పెదలింగన్న, తల్లిపేరు దెలియుట కేయాధారము లేకున్నను జతుర్థాశ్వాసాంత పద్యమునందు 'సాధ్వీశతవినుత చెన్నమాంబానుత' అని సోమేశ్వరునకు విశేషణము వాడినందున నీచెన్నమ్మ తల్లియనియు, నీమె సోమేశ్వరువరప్రసాదంబున రుద్రయను బుత్త్రుఁగాఁ బడసియుండవచ్చుననియుఁ దోఁచుచున్నది. ఈతనినివాసస్థలము నెల్లూరిమండలమునందలి కందుకూరనుగ్రామము ఈతనివంశమువార లిప్పటికి నాయూరనున్నట్లు తెలియుచున్నది. ఇతఁడు గుంటుపల్లి. భాస్కరునికాలమువాఁడగుటచేఁ గ్రీ॥ శ॥ 1620 ప్రాంతమువాఁడని కవులచరిత్రనుడువుచున్నది. ఇక్కవి నిరంకుశోపాఖ్యానమే కాక సుగ్రీవవిజయ మనుమఱియొక ప్రబంధమునుగూడ రచించెను. ఆగ్రంథమును గుఱించి యీకావ్యమునందుఁ బ్రశంససేయకుండుటవలన నీకబ్బము రచించినపిదప దానిని రచించిన ట్లూహింప వలసియున్నది.

ఇతం డాశ్వాసాంతగద్యమునందు 'పెదలింగనార్యగర్భార్ణవ పూర్ణిమాత్రేయ' యని వక్కాణించియున్నాఁడు. తొల్లిటికవు లెల్లరు మాతృగర్భము నర్ణవమునకుం బోల్చి తాముఁ జంద్రులమని చెప్పియుండిరే కాని యీలాగునఁ జెప్పలేదు. ఇట్లునుడువుటకు నేదేని పూర్ణాభిప్రాయము కవి మనమున నుంచుకొనియుండు ననవలసియున్నది. ఊహింప విద్వజ్జనులు ప్రార్థితులు. ఈగ్రంథమును గందుకూరిసోమేశ్వరనాథునికిం గృతి యిచ్చెను. ఈకవి స్వర్ణ కారుండయ్యును నిప్పటిదురభిమానదుర్విదగ్ధులవలెఁ గాక యత్యంతము దేవబ్రాహ్మణభక్తియు, ఆస్తిక్యముఁ గలిగినవాఁడనుటను నీతనిగ్రంథమునం దచ్చటచ్చట సమయోచితముగ వర్ణింపఁబడినపద్యంబులే చాటుచున్నవి. ఈతనికవిత్వము మిక్కిలి రసవత్తరమును, మృదుమధురపదభూయిష్ఠంబును, కౌశికీవృత్తి ప్రవిష్టంబును, ద్రాక్షాపాకోపశోభితంబును నై పఠితృశ్రోతృజనంబుల హృదయంబుల మహానందాంబుధి నోలలాడించుచున్నది. ప్రౌఢపద ప్రయోగమును, సమాససంవిధానచాతుర్యమును బట్టిచూడ నీతనివ్యాకరణ శాస్త్రపాండిత్య మపారమని తోఁచుచున్నది. వర్ణనాసందర్భములయందు సమయానుగుణముగఁ జక్కనిలోకోక్తులఁ నిముడ్చి రసభావా

డుఁ బోనాడక స్వభావోక్తిని వర్ణించుకవులలో నితని నెవ్వరుఁ బోలరనఁ దగును. ఈగ్రంథమున విటజనుల వేషభాషలును వారిపై వేశ్యకాంతలు ప్రయోగించుమాయోపాయంబులును నెంత ముచ్చటగ నెంత రమ్యముగ వర్ణింపఁబడి యున్నవో చూడుఁడు. ఈగ్రంథము నెట్టివేశ్యాలంపటుఁడైనను జక్కఁగఁ జదివి యర్థము గ్రహించినచోఁ దోడన వారియం దాతనికి రోఁత జనించుట యబ్రము గాదు. ఈతనికవిత్వముగుఱించి సక్రమముగ నెంతేని వ్రాయవలసియున్నను దీఱికలేమిఁగాలాంతరమున నగుఁగాకయని మండూకప్లుతి యొనర్చినందుల కెంతయుఁ జింతగనే యున్నది. ఈగ్రంథమునందలికథ తెనాలి. రామకృష్ణునిపాండురంగమాహాత్మ్యములోని నిగమశర్మకథ ఛాయననుసరించియున్నది. ఆదికావ్యమగుశ్రీరామాయణము పితృభక్తి,యాశ్రితసంరక్షణము మున్నగునీతులనువలె, మృదుమధురముగాఁ బ్రియురాలు మందహాసముచేఁ గ్రేగంటి చూపులచేఁ గచకుచవిక్షేపణములుమున్నగు విలాసములచేఁ బ్రియుని మనము నొవ్విరీతిఁ దనయిష్టమును దెలియంజేయున ట్లీకావ్యము 'లోకములో నెంతధనికుఁడైనను వేశ్యాలోలుఁడేని నిష్కదరిద్రుఁడై మహావమానమునం బడి చెడుననియు, మౌర్ఖ్యముచేత నేనియు భగవద్భక్తి గల్గినచో దరిద్రుఁడైనను భగవత్కటాక్షంబున నత్యంతైశ్వర్య సంపన్నుఁడగుననియు'—నిట్టినీతుల మనోహరముగ బోధించుచున్నది.

కావున రసికాగ్రణులు నీతిబోధకములును, రసవత్తరములును, సలక్షణములు నగునిట్టిమహాకావ్యంబుల గ్రహించి చక్కఁగఁ జదివి, కాకితములుమున్నగునవి చతుర్గుణితక్రయధనమునకు నైతము దొరకని ప్రకృతఘోరయుద్ధసమయంబునఁ గూడ సంస్కృతాంధ్రభాషాపోషణ బద్ధదీక్షు లగుటంజేసి వ్యయప్రయాసముల కోర్చి ప్రాచీనంబు లగు సద్గ్రంథంబులఁ బ్రకటించుచున్న బ్రహ్మశ్రీ, వావిళ్ల. రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్‌వారికి మిగులనుత్సాహంబుఁ గలుగంజేయుచు, గ్రంథవిషయవిమర్శనంబునఁ బురాతనాధునాతనగ్రంథరస వైలక్షణ్యముం గనుఁగొని, యుభయభాషాపాండిత్యముం బడసి యానందింతురుగాత యని యెంతయు ధీమంతులఁ బ్రార్థించుచున్నాఁడ.

శ్రీమదుత్పల. కౌశిక. వేంకటనరసింహాచార్యులు.

శ్రీరస్తు.

నిరంకుశోపాఖ్యానము.

పీఠిక

భాషారమణీవిమృష్టపదరాజీవోత్తమాంగార్చ్యుఁ డా
ర్యాభామాపరిణేత సర్వజగదారాధ్యుండు మూర్తిత్రయీ
శోభాకందము కందుకూరినగరీసోమేశ్వరస్వామి లో
కాభీష్టంబు లొసంగుఁగాతఁ గరుణాయత్తైకచిత్తంబునన్. 1

సీ. పక్కిరాతేజిపై నెక్కినయభ్యాసి చాణూరుఁ ద్రుంచినసత్యరాశి
సిరిమనోధనము ద్రుచ్చిలిన కన్నపుదొంగ గొల్లచేడెలతోడుఁ గోడెకాఁడు
భువనమంతయుఁ గన్న పుత్రుఁ గాంచినతండ్రి స్వర్ణాంబరముఁ గట్టు వన్నెబెట్టు
పౌరస్త్యభోగిపైఁ బవళించుసుఖవాసి పరమపదం బేలుపాదుసాహి
గీ. మానవుల కెల్ల నిజపదస్మరణమాత్ర, నైహికాముష్మికము లిచ్చునట్టిదాత
కందపురజనార్దనుఁడు భీకరవిరోధి, మర్దనుఁడు భక్తలోకంబు మనుచుఁగాత. 2

క. శతకోటికల్పవాటీ, శతకోటిద్యుతుల నవ్వసతి గల్గినయా
చతురాస్యు నఖిలవిద్యా, చతురాస్యుఁ దలంతుఁ గావ్యసర్గంబునకున్. 3

సీ. చంద్రరేఖాసమాసంగరంగత్ఫాళి శోభితహారవక్షోజపాళి
శమదమాన్వితమనస్సమధూళిసుమధూళి లసమాననానాకళాప్రతోళి
ప్రతిపక్షరాక్షసప్రాణానిలవ్యాళి దీప్రానుకంపారసప్రణాళి
రాజీవగేహాసరస్వతీముఖ్యాళి నతజనవ్రాతమానసమరాళి
గీ. రాజశేఖరచేతఃపయోజహేళి, సకలనిగమార్థకుసుమభాస్వన్మధూళిఁ
జిరకృపాలోకపోషితసేవకాళిఁ, గాళిఁ బ్రణుతింతు సుపదరింఛోళికొఱకు. 4

ఉ. ఏలికసానియై యనిమిషేందునిభాస్యల కాదరంబుతో
వాలికచూపులం బనులవైపులు దెల్పు సమస్తదేవతా
పాలికఁ జంద్రజూటకులపాలికరాజదురోజపాళికం
గాళికఁ బాదసేవకశిఖావళకాళికఁ బ్రస్తుతించెదన్. 5

సీ. కొమ్మపై సవతిఁ గైకొని నిల్చె నని నాథు ఱొమ్మపై నిల్చె నారూఢిమహిమ
నఖిలలోకాధీశుఁ డగునాయకుని దెచ్చి యిల్లటం బిచ్చి పుట్టింట నిలిపెఁ
దనపేరు మున్నుఁగా ననిమిషాదులచేతఁ బ్రణుతింపఁగాఁ జేసెఁ బ్రాణవిభుని
దనమజ్జనులఁ బ్రోవ నొనరించెఁ బతివాలుఁగన్నుఁ దామరలందుఁ గాఁపురంబు
గీ. చక్కఁదనమున నీరేడుజగములందు, సవతుఁగాంచనిసుతుఁగాంచె భవునికరుణఁ
దలఁపఁజెల్లదె గుణధన్యఁ గలుషశూన్య, సాధుమాన్యఁ గృపానన్య జలధికన్య. 6
శా. భూషామౌక్తికకాంతి దేహరుచితోఁ బోరాటమాడన్ మరు
ద్వేషారత్నకిరీటఝాటసుషమాయోయుజ్యమానాంఘ్రి ని
శ్శేషశ్రీ విరివమ్మిగద్దియ సమాశ్లేషింపఁ గొల్వుండు నా
భాషాదేవిఁ దలంచెదన్ రసలసద్భాషావిశేషార్థినై. 7
ఉ. చెక్కుటఁ బత్రవల్లరి సృజింపఁగఁ బూని మనోజకేళి నా
యక్కఱ దీర్పవే యనుచు నక్షరపంక్తి లిఖింపఁగాఁ దద
న్యక్కృతకైతవంబు హృదయంబున నారసి ప్రాణనాథుతో
నొక్కపిసాళినవ్వు నవలొత్తఁగ నవ్వెడువాణిఁ గొల్చెదన్. 8
ఉ. శుష్కవచశ్శిలాతతుల సూటిగఁ జూచి మహాకవిశ్రవ
శ్శష్కులికావిదారణము సల్పఁగ నేర్చినజాణలార మీ
ముష్కరతాసమున్నతికి మ్రొక్కెద నాయెడఁ జూపరాకుఁడీ
దుష్కవులార సాధుజనదూషణభూషణభూషితాత్ములై. 9
క. అని యిట్లు దేవతాప్రార్థన మాపాదించి గురులఁ బ్రణుతించి పురా
తనకవుల నెంచి దుష్కవి, జనపశువుల నోసరించి సమ్మదమొదవన్. 10
వ. ఏ నొక్కమహాప్రబంధంబు సేయ నూహించియున్న సమయంబున. 11
సీ. శార్దూలచర్మమో జాళువాచేలయో కాని నిద్దపుమేనఁ గట్టినాఁడు
కమనీయభస్మమో గంధచూర్ణమొ కాని వాసనల్ వెదఁజల్లఁ బూసినాఁడు
ధవళభుజంగమో తారహారమొ కాని మృదుతరగ్రీవ ధరించినాఁడు
తతజటాజూటమో ధమ్మిల్లమో కాని పొలుపార నౌదలఁ బూనినాఁడు
గీ. చంద్రఖండంబొ పుష్పగుచ్ఛంబొ కాని, మూర్ధసీమ నతిప్రేమ ముడిచినాఁడు
జంగ మొక్కఁడు నిర్జితానంగమూర్తి, నిదురవోవంగ వచ్చి నాయెదురనిల్చె. 12
క. నిలిచినఁ దచ్చరణాంబుజ, ములకు ననేకప్రణామములు సేసి కృతాం
జలినైన నన్నుఁ గని కో, మలవిరళగభీరధీరమధురోక్తులచేన్. 13
వ. కవీంద్రా నమ సరసనిస్తంద్రంబుగా నీవు సృజింపంబూనిన కావ్యకన్యకాలలామంబున

శంకువగా నాయురారోగ్యమహాభాగ్యంబులొసంగెద నన్నుంబరిణేతం జేయుమని
యానతిచ్చెఁ దదనంతరంబ. 14

క. తలతల మనుచీఁకటితోఁ, దెల తెలవాఱంగ లేచి తెలియఁగ నపుడా
కలచందము నామనమునఁ, గలచందమునొక్కటైనఁ గడువేడుకతోన్. 15

ఉ. ముంగలనిల్చి సర్వజనమోహనదేహనవీనకాంతిమీ
రం గరుణానిరీక్షణపరంబుగ నిగతిఁ బల్కినట్టియా
జంగమసార్వభౌముని భుజంగమభూషణుఁ గా నెఱింగి యు
ప్పొంగి తరంగితప్రమదపూరితమానసపంకజుండనై. 16

ఉ. నామది నెప్పుడుం బ్రమథనాయకు నిష్టసుఖప్రదాయకున్
సోమశరీరుదానవసమూహహరారుఁ గృతీశుఁ జేయఁగాఁ
బ్రేమజనించు నాదరణపేశలుఁ డమ్మహనీయమూర్తియే
మామకభాగ్యసంపదనుమానసముపంచితవామభాగుఁడై. 17

గీ. వచ్చి కృతికన్యకాసముద్వాహమునకు, శుల్కముగ నాయురారోగ్యసుప్రసిద్ధు
లిత్తునని యల్లుఁడగుటకు నిచ్చగించె, నింతకంటెను సౌభాగ్య మెందుఁ గలదె. 18

ఉ. కోమలవర్ణధామయును గోవిదసంస్తవనీయలక్షణ
స్తోమఫలాభిరామయును శుంభదలంకరణప్రసాధన
స్థేమయు నప్రతర్క్యగుణసీమయు నైనమదీయకావ్యక
న్యామణి నిచ్చి మంచుమలయల్లుని నల్లునిఁగా నొనర్చెదన్. 19

సీ. తలపై వియద్గంగ గలుగునిత్యస్నాత కైలాసగిరిదుర్గ మేలు నేత
త్రిపురంబు లొకకోలఁ ద్రెళ్లఁ జేసినవాఁడు కందర్పుఁ గెల్చినయందకాఁడు
పాపరాఁ దాల్చినపరుఁడు విక్రమరంహుఁ గరిదైత్యుఁబొరిగొన్నపురుషసింహుఁ
డంబుజాక్షికి దేహ మర్ధ మిచ్చినదాత కలితసారుఁ గుమారుఁ గన్నతాత

గీ. మదవదరిదరిద్రాణదోర్దండలాగ్ర, జాగ్రదసురాగ్రచరనిహింసనవిశాలు
శూలిరాజపరిష్కార్యశూలినామ, ధన్యుఁ డర్హుండుకాఁడె మత్కావ్యమునకు. 20

వ. అని యుద్దేశించి. 21

షష్ఠ్యంతములు.

క. దుస్సాధుప్రథమసుధా, భిస్సారిబలాతిరేకభీదానునకున్
నిస్సీమకామదోహిప, యస్సురధేనునకు నాశ్రితాధీనునకున్. 22

క. ధూపాయితగోపాయిత, పాపాయితదనుజసుకృతభాసితదనుజా
టోపున కగజాపున కగ, చాపున కాసక్తభక్తసల్లాపునకున్. 23

క. రంగత్కరుణారసహృద, యంగమభృంగారునకు లతాంతాయుధమా

సాంగారున కాశ్రితగిరి, శృంగారున కపరిమేయశృంగారునకున్. 24

క. కటకాయితఫణికి శిఖా, ఘటశీతలఘృణికి నర్ధకాంతామణికిన్
గుటిలాళిలదనుజగజ, స్ఫుటనకళాసృణికి దేవచూడామణికిన్. 25

క. ప్రేయస్సితగళునకున్, సాయకముఖదళితరాత్రిచరమల్లునకున్
గాయజగురుభల్లునకున్, మాయాభిల్లునకు మంచుమలయల్లునకున్. 26

క. కాశీపట్టణముఖ్యుని, వేశున కవనీశసౌధవేశునకు వియ
త్కేశునకుఁ గంపపురసో, మేశునకుఁ బ్రభానిరస్తహిమకాశునకున్. 27

వ. సముజ్జ్వలాలంక్రియాభిరామంబుఁగా నానసమర్పింపంబూనిన నిరంకుశోపాఖ్యానం
బనుకృతికన్యాలలామంబున కాజన్మకథ యెట్టిదనిన. 28

మ. అసహాయాపరిమేయదుర్జయబలాహంకారదుర్వారవై
రిసహస్రప్రతిఘప్రమారణచణోద్రేకాసివిద్యుత్సము
ల్లసనానంతరజాయమానమహితద్రాఘిష్ఠగర్జాఘనుం
డసమానాకృతి ధర్మశీలుఁ డనురా జత్యంతసంతుష్టుఁడై. 29

క. కొలువున్నయెడకుఁ దనని, ర్మలతేజము సూర్యుతోడ మార్మలయంగా
పులహుఁ డనుమౌని నిర్గత, కలహుఁడు చనుదెంచె శిష్యగణసంవృతుఁడై. 30

క. చనుదేర నెదురు గాఁజని, మునిసింహుని నర్ఘ్యపాద్యముల సంతుష్టా
త్మునిఁ జేసి రత్నసింహా, సనమునఁ గూర్చుండ నునిచి సవిధక్షోణిన్. 31

వ. తాను నొక్కసముచితాసనంబునం గూర్చుండి ప్రసంగవశంబున నిట్లనియె. 32

సీ. ఆఖిశాస్త్రములందు నడిగినతా వెల్ల నిదమిత్థ మని తెల్ప నెవ్వఁ డోపుఁ
దెలిసి ధర్మాధర్మములు పాలునీరు నేర్పఱచిన ట్లెవ్వఁ డేర్పఱపనేర్పు
నమరాదికమనీయ మగుతపస్సామ్రాజ్యపట్టంబు నెవ్వాఁడు కట్టుకొనియె
లోకంబునకు దురాలోకంబు బ్రహ్మావలోక మెవ్వఁడు నేయు లోకమందు

గీ. మీరు దక్కంగ నో త్రిలోకీరహస్య, కర్మమర్మవివేకజంఘాలదృష్టి
ఫాలలోచనపరభక్తిపారవశ్య, దళితకామాదిరిపువర్గకలహపులహ. 33

క. ఒకవేదమొ యొకశాస్త్రమొ, యొకధర్మమొ యొక్కనయమొ యొక వినయంబో
యొకశమమొ యొక్కదమమో, సకలము నీయంద కలవు చాతుర్యనిధీ. 34

ఉ. ఓమునిసార్వభౌమ సుజనోత్పలశీతలధామ వాక్పణి
స్వామి తలంక నేము మది సందియ మొక్కటి విన్నవించెదన్
దామరసాక్షకీర్తనమొ తత్త్వరహస్యమొ యిస్సిరో యితం
డేమి తలంచె నిప్పు డని యెన్నకుఁడీ మిమ్ముఁ జాల వేఁడెదన్. 35

క. వ్యసనములలోనఁ బ్రథమము, వ్యసనము సంభోగకాంక్ష యదిదోషమలీ
మస మనఁగ నిందు నందుం, బ్రసరించినవాఁడు పాపబాహ్యుఁడు కలఁడే. 36

క. నా విని మునిశేఖరుఁ తో, భూవల్లభ వెఱవనేల బుధసంస్తుత్యం
బీవాక్య మేమి యల్పమె, నీవడిగినయంత మోహనిర్నిద్రుఁడవే. 37

చ. అడిగిననేమి దోసమె సమస్తధరాతలనాథ కోరికల్
సుడువుల సున్నవే మనసులోపలఁ గాక రతిప్రసంగముల్
వడవనియంతమాత్రనె విదారితమోహుఁడె యావిచారముల్
విడువుము వాగ్విశేషమును విశ్రుతవేషము మోక్షహేతువే. 38

క. కావున విచారమేటికి, భూవర విను సకలదోషములకు నిరాఘా
టావాసమానె కడుకరు, ణావేశధురీణచిత్తుఁడైన ఘరిత్రిన్. 39

చ. కలరుసుమీ మనోజశరకంపితధైర్యశరవ్యులై తలం
పున వచనంబులం క్రియల భోగవతీజనమంద యిచ్ఛ ని
చ్చలముగఁ బూని తక్కినవిచారము దూరముఁజేసినట్టిమొ
క్కలపుమనుష్యులుం బుధులు గానవిసద్గతిఁ గన్నవా రిలన్. 40

మ. అది యాజన్మమునందుఁ జేసినవివేకాయత్తసద్వృత్తసం
పదకా దోసరపాల పూర్వకృత మామాహాత్మ్యవిస్ఫూర్తి యెం
తదురాచారధురీణుఁ డైనసఘసంతాపంబు రాదేని య
మ్మదనారాతికృపావిపాక మది సంభావ్యుండు వాఁడేరికిన్. 41

వ. దీని కొక్కయితిహాసంబు కలదు చెప్పెద సావధానాంతరంగుఁడవై విను మని
యిట్లు చెప్పందొడంగె. 42

కథాప్రారంభము.

సీ. కమలాకరము తోటఁ గమలాకరము తోట జలజాతవిస్ఫూర్తి తెలియఁబడక
రాజమండల మోట రాజమండల మోట కువలయప్రియవృత్తి వివరపడక
మాణిక్యచయ మోట మాణిక్యచయ మోటఁ గ్రొత్తడాలునెలంగ గుఱుతుపడక
యమరదీర్ఘిక తోట యమరదీర్ఘిక తోట ఘనసువర్ణాబ్జత గానఁబడక

గీ. గోపురము తోట మణిమయగోపురంబు
తోట గురుసమున్నతిమెయిం దేటపడక
ద్వాపరంబున విలసిల్లుద్వాపరంబు
గరిమఁ దనరారు మాణిక్యపుర మనంగ. 43

శా. మాణిక్యక్రియమాణసౌధసుషమామాయాసకృత్తర్తుకా
మైనాక్షీసహాక్షీతిసంభ్రమభరవ్యాలోకమానాభ్రగా
క్షీణానర్గళహాసభావిదళితస్ఫీతాంధకారత్రియా
మాణాభూతసితాన్యపక్షతతికం బొప్పున్ణాం బల్పమే. 44

సీ. వైడూర్యకల్పితవ్యావదిక్తులు ప్రద్మరాగకవాటజప్రభలఁ బెనుప
మరకతకుడ్యసంపాతదీధితి మహానీలవేదిశ్రీకి నెనరుఁ జూపఁ
బద్మరాగోజ్జ్వలప్రాసాదరుచి విద్రుమస్తంభకాంతుల మమతఁ బ్రోవఁ
వజ్రకుట్టిమశోభ పరమౌక్తికస్యందనచ్ఛాయ కేప్రాపు నట్టు సేయు
గీ. దీప్రగోపురగోమేధికప్రకాశ
మనుదినంబును దనకుఁ దో డభిలషించు
నిఖిలమణిసంపదలు నందు నెరయఁ గతన
మణిపురం బండ్రు దానినామము నృపాల. 45

క. గురుతరము తత్పురాంతర, ధరణీసురశాస్త్రకోవిదత్వం బాహా
గురుతరము గాదు నారద, గురుతరముం గాదు వారిఁ గూడి వచింపన్. 46

సీ. అత్యంతబాల్యంబునంద విశ్వామిత్రు లాశ్చర్య మొందు శౌర్యంబుఁ జూపి
యుజ్జ్వలకాంతిచే నుగ్రధర్మ మడంచి మహిజనాశ్రయసత్యమహిమఁ బొంది
యాజగమానితమగు మహావని నెలర్పుచు సమున్నతమగు రూఢిఁ జెలఁగి
యతులగంభీరత నంభోధి లంఘించి గరిమ నలంకారకలితు లగుచుఁ
గీ. స్వప్రగల్భతఁ బౌలస్త్యజయముఁ గాంచి, కుజనవారణలీలఁ గైకొని యయోధ్య
బలసమగ్రతచేఁ బట్టభద్రులైరి, రామవిభు లౌర యప్పురి రాజవరులు. 47

క. ఇచ్చెద నని సురశైలముఁ, దెచ్చియు శోధించి విలువఁ దీర్పఁగ నవుగా
బుచ్చుకొనఁ దిరుగ నమ్మఁగ, నచ్చటఁ గలవైశ్యులందు నధముఁడె చాలున్. 48

క. అం దరుదారుజఘన్యజు, లందఱు దారుణ బలాఢ్యు లగుదురు ధృతిచే
మందరము లయ్యుఁ దెలియన, మందరము ల్వింత గాదె మహిమండలిలోన్. 49

సీ. చెక్కుటద్దములపైఁ జిఱునవ్వు చినుకులు వాఱ మోవి చలించుపాటఁ బలికి
కనుఱెప్ప లరవంచి కర్ణాంతములు దాఁట నలుసాల నృత్యంబు దొలుకఁ జూచి
కోదమజక్కవవంటి గుబ్బచంటికెలంకు గాన రా జిలుఁగుఁ జెంగావి గప్పి
కచభారకుచభారకటిభారములచేతఁ గాయంబు త్రైభంగికముగ నిలిచి
గీ. ప్రియవయస్యాభుజాసమర్పితకరాబ్జ, లగుచుఁ దమయిండ్లముంగిళ్ల నప్పురమున
విటులతో మాటలాడెడువెలవెలందు, లన్యవేశ్యలకుఁ గొలందులా జయింప. 50

ఉ. ఒక్కొకవేళ దేవపతియొద్దకు నారదుఁ డేగుదెంచి యా
చక్కనగబ్బిగుబ్బెతలచక్కఁదనంబును నాట్యవిద్యయున్
మక్కువ నేఁతలున్ విటులమర్మ మెఱుంగుటలుం గణింపఁగా
గ్రక్కున దేవలోకగణిక ల్దలవంతురు సిగ్గుపెంపునన్. 51

ఉ. దండకు నేగుదెంచి బరిదండకు విల్వయొసంగి పువ్వుఁబో
దండనిశాతమార్గణవిదారితభావముఁ జెందలే మయో
దండకు నీకు నోయబల దండము దండము దండ మంచు దో
ర్దండము లెత్తి మ్రొక్కుదురు గ్రక్కురఁ గన్గొని పౌరపల్లవుల్. 52

గీ. ప్రకటకటకంబు పాదవిభ్రాజితంబు
నైనయగసంఘ మని చూచి యచలభావ
హైన్యమున నాగసంఘాత మంద్రు సుకవు
లచటిమదకుంజరముల నేమని నుతింతు. 53

క. మనసైన నీడుగుణ్ణముఁ, గనుగొనలే రచటిఘోటకములకు భువిలో
మన సైన నీడు గాదా, యనఘునిరాఘూటజవసమగ్రతచేతన్. 54

క. ఒకకొన్ని మదికిఁ దోఁచినఁ, బ్రకటించితిఁ గాని యచటిబహువస్తుసమృ
ద్ధికత శతపత్రసంభవు, నకు నైన గణింపరాదు నరనాథమణీ. 55

క. ఆపురమునందుఁ జేయుం, గాఁపురము సమస్తజనులుఁ గణుతింప బుధ
స్తూపతి మతి రుండవభా, షాపతి సురశర్మకర్మసౌష్ఠవగురుఁ డై. 56

శా. చాతుర్వైద్యపరాయణుండు బహుశాస్త్రగ్రంథనిర్ణేత వి
ఖ్యాతాచారధురంధరుండు హరిపాదాంభోజసేవాకళా
సాతత్యప్రథితుండు లక్షణవిరాజత్కావ్యసర్గక్రియా
ద్వైతీయీకసరోజసూతి యతఁ డేతన్మాత్రుఁడే భూవరా. 57

క. పరకాంతాముఖదోషా, కరకాంతిస్పర్శనమునఁ గడు మొగుడుచునా
ధరణీసురునేత్రంబులు, సరసీజము లన్నమాట సహజము గాదే. 58

శా. శిష్టత్వంబున వేదశాస్త్రపఠనశ్రీచేత నాధాతకుం
దృష్టింపంగ నశక్యుఁడైన ధరణీదేవోత్తముఁ శ్రౌతని
ర్దిష్టాచారదురంధరత్వమున నార్త్విజ్యంబు సల్పంగ న
గ్నిష్టోమాదులు నేసె నాతఁడు భువిన్ గీర్వాణసంతుష్టిగన్. 59

మ. అతిభక్తిం గృహిణీలలామము పదవ్యాసంగచంగాత్మ యై
ప్రతివారంబును భక్ష్యభోజ్యములు సంపాదించి వడ్డింపఁగా

నతిథుల్ భోజన మాచరించి సుఖులై యాశీర్వదింపంగ దా
చతురాస్యాన్వయవార్ధిచంద్రమునకున్ సంతోష మెంతో యగున్. 60

ఉ. ఎంత కృపావిపాకభర మెంతనిరంతరధైర్య మాదరం
బెంత వివేక మెంత భయ మెంత ససమ్మదభావ మెంత యా
శాంతమనస్కమాళికి నిశాంతమునం ధరణీసుపర్వుల
శ్రాంతము భోజనోత్సవము సల్పుతఱిన్ గణనాధికంబుగన్. 61

సీ. అభ్యాగతారాధనాపాద్యమానార్ఘ్య పాద్యపాథఃపూరపంకిలంబు
భోజనానంతరభాజనస్రుతఘృత స్వచ్ఛమధుద్రవపిచ్ఛిలంబుఁ
బరిశీలితాగమోపన్యాసపరశిష్య బృందవాక్సందర్భతుందిలంబుఁ
గాంచనవేద్యలంకారచూర్ణాయిత ప్రకటితకర్పూరసికతిలంబు
గీ. దేవపూజావసరసముద్దీప్యమాన, చారుమణిరంగవల్లికాశర్కరిలము
మహిప నుతిసేయఁ జెల్లదే యహరహంబు, నాతనిగృహంబు సకలభాగ్యావహంబు.

క. అల రెండువేలజిహ్వలు, గలవానికి నైనఁ దరమె గణుతింపఁగఁ ద
జ్జలజాసనకులజార్పిత, కలమాన్నసమోదవేదగర్భశ్రేణిన్. 63

క. అది యెం తైనను గలదో, కదనజయాధార తజ్జగన్నుతమహిమా
స్పదచరితుఁడు సుతహీనత, మదిచింతిలు నెంతవారు మానరుసుమ్మీ. 64

గీ. విప్రుఁ డింటికి వచ్చిన విమలభక్తి
నన్నదానాదు లొసఁగి నెయ్యమునఁ జేరి
యయ్య పుత్రులు మీకెంద అనుట గాని
యితర మేమియు నడుగఁ డాక్షితిసురుండు. 65

సీ. నందనుం డాత్మాభినందనుండై ముద్దు మాటలఁ గరఁగింప మలయువారిఁ
దనయుండు సముదంచితనయుఁడై చదువ నాగమపురాణాదులు గఱపువారి
సూనుండు వాక్యప్రసూనుఁడై పెద్దలఁ బూజింపఁ వేడుకఁ బొందువారిఁ
నాత్మజుం డధికరూపాత్మజుండై భార్యయును దాను మెలఁగంగఁ దనరువారిఁ
గీ. జూచి హాకృష్ణ బ్రహ్మాదిసుతులఁ గాంచి, నట్టి త్రైలోక్యగురుని దేవాధినాథు
నిన్ను సేవించువారికి నిస్తనూజ, భావమా యంచుఁ జింతించి బ్రాహ్మణుండు. 66

ఉ. ఏమిజపంబుఁ జేసిరొకొ యేమి తపంబొనరించిరొక్కొ యే
మేమి సపర్య లార్యతతి కిచ్చిరొకో జగదేకపూజ్యులై
తాముఁ దనూజరత్నములఁ దామరతంపరరై చెలంగువా
రీమహిఁ దొల్లి యంచు నుతియించు మహీసురుఁ డాత్మలోపలన్. 67

ఉ. ఓరమణీమనోభవ సమున్నతదుష్కృతదావపావకా
సారము పుత్రుఁ డాప్తవనచైత్రుఁడు గల్గమి నంచ లేనికా

సారమువోలె నాసరసిజప్రభవాన్వయవార్ధిచంద్రుసం
సార మసార మై మిగుల సన్నుతి కెక్కకపోయె దుస్థితిన్. 68

మ. నరలోకంబునఁ గల్గుతీర్థముల మాన్యప్రక్రియం గ్రుంకనీ
నరకక్లేశనివారకంబు లగునానాక్షేత్రముల్ మెట్టనీ
యురరీకారముతోడ యజ్ఞములు వేదోక్తంబుగాఁ జేయ నీ
పురుషుం డాత్మజహీనుఁడై సుగతికిం బోనేరఁ డుర్వీశ్వరా. 69

సీ. సిద్ధాంజనము వేఱె సిద్ధింపవలయునే పుత్రుండు గల్గిన భూవరేణ్య
సురమహీజము వేఱె దొరకంగవలయునే తనయుండు గల్గిన మనుజనాథ
యమరరత్నము వేఱె సమకూడవలయునే తనయుండు గల్గిన ధారుణీశ
దైవధేనువు వేఱె దక్కంగవలయునే సూనుండు గల్గిన మానవేంద్ర

గీ. సుతుఁడు గల్గినఁ బరలోకసుఖముఁ గాంచు
నాత్మజుఁడు గల్గఁ గుల మెల్ల నతిశయిల్లుఁ
గొడుకు గల్గిన ఋణశుద్ధిఁ బడయవచ్చుఁ
బరమసుఖకారణము తనూభవుఁడు సువ్వె. 70

క. కొడుకులు లేనిమనుష్యుఁడు, విడిముడి గలఁడైనకంటె విశ్వములోనన్
గొడుకులు గల్గిన మనుజుఁడు, బడుగైనను మేలు కుముదబంధుకులీనా. 71

క. కావునఁ దనయావాప్తికి, భావమ్మున నమ్మహానుభావుఁడు ధరణీ
దేవుఁడు నతగతి శ్రీయో, షావల్లభు దూఱ నతనిస్వప్నమునందున్. 71

ఉ. ఓనియమానుషంగ భవనోన్నతభాగ్యతరంగ దీనర
క్షానిపుణాంతరంగ సుతుఁ గాంచెదు చంచదుపాయశాలి భా
షానతసర్వమౌళి హితసారసహేళి యటంచు నిందిరా
ప్రాణసఖుం డొసంగె ఫలరాజము నద్భుతదివ్యతేజమున్. 73

వ. ఇట్లిచ్చిన. 74

మత్తకోకిల. లేచి యంతకు మున్నె మేల్కని లీల నాస్యపదద్వయీ
సేచనాదులు దీర్చి ధౌతపుఁజీరఁ గట్టి రయంబ కా
లోచితం బగుగేహకృత్యము లోలిఁ జేయుసతీమణిన్
జూచి యిట్లను వింటివే యిఁకఁ జోద్యపుంగల యంగనా. 75

ఉ. ఓకలకంఠకంఠి జలజాంబకుఁ డాదరపూర్ణచిత్తుఁడై
నాకలలోన వచ్చి నలినప్రభవాన్వయ చింత యేటికిన్
నీకొకపుత్రుఁ డార్యమహనీయచరిత్రుఁడు గల్గు నంచు ల
క్ష్మీకుచగంధలిప్త మగుచేత ఫలం బొక టిచ్చె నావుఁడున్. 76

క. మనపాలిటిస్వామిఁ డా, వనరుహలోచనుఁడు లోకవంద్యుఁడు లేకుం
డిన వచ్చునె దయ నిట్లిచ్చునె పక్వం బైనఫలము సుతఫల మనుచున్. 77

ఉ. ఓసరసీరుహాసనకులోదధికల్పమహీజ భక్తర
క్షాసముదగ్రమానసుఁడు శౌరి దయాగుణహారి మీ నిది
ధ్యాసకుఁ జాల మెచ్చి వరదాన మొసంగె నొసంగఁ జెల్లదే
దాసులఁ బ్రోచుచింత మురదానవహంతకు నేఁడు వింతయే. 78

సీ. అన్నచేఁ బరిభూతుఁ డగుదైత్యుఁ గాచినశరణాగతత్రాణపరిచయంబు
మకరపీడిత మైనమదదంతిఁ బ్రోచిన యార్తరక్షాసముద్యమనిరూఢి
తండ్రి నిర్బంధింపఁ దనయుని రక్షించిన భక్తలోకాధీనభావరేఖ
రారాజువలన ధర్మజు నుద్ధరించినయాశ్రితపక్షపాతానువృత్తి
గీ. మఱచెఁ గాఁబోలు ననుచు నవ్వారె సమస్త, జనులు ననపత్యదురితదుస్సహసమీర
సముదయోద్ధూతచేతోంబుజాతబుధవి, నీతు మిముఁ గావకున్న నో నిర్మలాత్మ. 79

క. అక్కమలాక్షుం డాద్యుఁడు, దక్కఁగఁ బోషకులు గలరె తలపోయంగా
నిక్కల నిక్కల సందియ, మొక్కింతయు లేదు కోర్కు లొనఁగూర్చుఁ జుండీ.

చ. అని యనిరోధబోధమహిమాన్వితమానస గాన యాదళ
ద్వనజదళాక్షి భర్తఁ గలవాక్యలనంబునఁ దేర్చి మించి య
త్యనుపమితాన్నదానవిభవాతిశయంబున విప్రకోటులన్
దనుపుచు నెప్పటట్లు సముదగ్రత నుండఁగఁ గొన్నినాళ్లకున్. 81

క. శరణాయితభరణాయత, కరుణారతుఁడైన దనుజఘస్మరుకృపచేఁ
దరణి భరియించుప్రాగ్దిశ, కరణిన్ భూసురునితరుణి గర్భముఁ దాల్చెన్. 82

క. నలుపెక్కెం జనుముక్కులు, తెలుపెక్కెన్ జెక్కు లారు తీరువహించెన్
బలిసె నునుగౌను శశికళఁ, గెలసెన్ నెమ్మేన గమనఖేలన మొలసెన్. 83

గీ. వామలోచన మధ్యంబు లేమిచేతఁ, జాల కృశమై రమామనస్స్వామికరుణ
గలిగి నప్పుడె యభివృద్ధిఁ గనియె నౌర, హరికటాక్షేక్షు దారిద్ర్యహరణదీక్ష. 84

గీ. పొలఁతు లెల్ల మెచ్చ భూమిభృత్సారంబు, సంగ్రహించె విప్రసారసాక్షి
యద్దిరయ్య వింత యాఁడురాజర్కంబు, నిర్వహించె సతు లఖర్వమతులు. 85

మ. హృదయేశ ప్రమదంబుతోఁ గుచయుగీహేరాళనీలత్వసం
పదతో నాననపద్మపాండిమముతోఁ బ్రస్తూయమానాంగరా
గదుకూలాదిజుగుప్సతోఁ జడిమతోఁ గార్శ్యంబుతోఁ బ్రావృడం
బుదకల్పాలకగర్భ ముద్ధురఘురాపూర్ణత్వముం జెందఁగన్. 86

క. అమృతపయోధిలక్ష్మిం, బమృతకరుం గాంచినట్లు హరికృపవలనన్
సుముహూర్తంబున భూసుర, రమణీరత్నంబు పుత్రరత్నముఁ గాంచెన్. 87

క. వైదికశేఖరునకుఁ బు, త్రోదయకాలమ్మునందు నుద్భూతములౌ
మేదురపులకాంకురములు, మోదారంభంబునకును మొలకలవోలెన్. 88

వ. ఇట్లపరిమితసంతోషసంతర్పితాంతఃకరణుండును సంభృతసమయసమానేయసముపరతకరణుండును దనయోత్సవసమాలోకనోత్సాహసాహచర్యసమాయాతసమీపగ్రామసకలగోత్రామరసన్నిధిసంజల్పితహరిప్రసాదప్రసంగుండును గళితకర్పూరతాంబూలదాన సంతోషితస్వాంతసీరంధ్రపురంధ్రీజనపరంపరానిరాఘాట కోలాహలశ్రీప్రసాదితగృహాంగణరంగుండును భూరిదానచంగుండును నై పెన్నిధానంబుఁ గన్న పేదచందంబున మేఘోదయంబుఁ గాంచినమయూరంబుకరణి కోమలవలాహకంబుం గనుంగొన్నచాతకంబుకై వడి హరిప్రసాదంబు నాలోకించుయోగీశ్వరునిపోలిక నభినవభానుబింబంబు వీక్షించు కమలాకరంబువిధంబునఁ బూర్ణచంద్రుఁ దర్శించుకలశాంబుధితెఱంగున సరోవరంబు నిర్వర్ణించుతర్షకునిమాడ్కిఁ ఫలితసహకారంబు నిధ్యానించురాజకీరంబువడువునఁ బ్రియనందన సందర్శనానందకందళ తుందిలహృదయారవిందుం డై యావిజ్ఞానస్వచ్ఛందుండు జాతకర్మంబు యథాశాస్త్రంబుగా నిర్వర్తించి తదనంతరంబ. 89

గీ. పదిదినంబులు సూతకప్రాప్తిఁ గడపి, పదునొకండవనాఁ డఘాపహాజలాభి
షేక మొనరించి బాంధవనైకపరివృ, తాత్ముఁడై యుండు నతనితో నవనిసురులు. 90

మ. అశనప్రగ్రహదానధర్మసురశర్మాకర్మసంపన్న పం
చశరాకారుఁడు నీకుమారుఁడు వచస్సంభారదుర్వారుఁ డై
విశదానర్గళశేముషీమహిమచే వేదాదివిద్యానిరం
కుశుఁ డౌనన్న నిరంకుశుం డె యనియెన్ క్షోణీసురుం డాఖ్యయున్. 91

క. ఈరీతి నమ్మహీసురుఁ, డారూఢచరిత్రపాత్రుఁ డగుపుత్రునకున్
బేరొసఁగె నాణిముత్తెపుఁ, బేరొసఁగిన కీర్తి బుధులు పేరుకొనంగన్. 92

క. అన్నప్రాశన చౌలము, లున్నతిఁ గావించెఁ జేసె నుపనయనము వి
ద్వన్నుతుఁ డెసఁగఁ దనూజున, కన్నలినాసనకులీనుఁ డాగమసరణిన్. 93

మ. చదివించెం ద్రయివాక్యముల్ గఱపె శాస్త్రంబుల్ పఠింపించె సా
మ్యదవిష్ఠప్రతిభం గవిత్వము రచింపంజేసె గానక్రియా
విదురుంగా నొనరించె వైదికకులావిఖ్యాత నాకారసం
పదుపేతం గుణధన్యఁ గన్యఁ గరమొప్పం జేసె నుద్వాహమున్. 94

సీ. అనిన విని ధర్మశీలుఁ డో మునివరేణ్య, విప్రతనయుండు వేదాదివిద్యలందుఁ
జతురుఁడై మించె నట్టి శైశవమునంద, యద్భుతం బందెఁ దద్వార్త లానతీవె. 95

శా. గంధర్వీకృతశృంగిరాజ సురగంగానద్ధకేశా నవ
స్కంధర్వీకయశోవిపాక కరుణాధన్యావలోకా లస
త్కంధిస్థాపితకాలకూట వినమద్దైత్యారిఘూట ప్రమా
దాంధంభావుక సింధురామరరిపుప్రాణోపహారాస్పదా. 96

శా. కార్ష్ణి బంధురకంఠమన్మథదిధక్షాదక్షవీక్షా శిఖా
తార్ష్ణవ్యజ్వలదంబకజ్వలనసిధ్యత్పాదసేవా కళా
తార్ష్ణాద్యస్తవగమ్యవాంఛితనితాంతస్వాంతమందారకా
పార్ష్ణిస్థానవిభాసమానమధుహబ్రహ్మాదిబృందారకా. 97

క. కవితృముఖకేళివసనం, భవితృవచగకుసుమపూజ్యపదయుగదమున
స్నవితృహరిణాంకలోచన, భవతృష్ణాహరణచణ కృపాపరిపూర్ణా. 98

పంచచామరము. చరాచరాదరానుషక్త సాధులోకవజ్రపం
జరా జరానిరాసిదేహ సత్యనిత్యవాక్ప్రియం
కరా కరాళరాక్షసాపకార కాహవక్రియా
పరా పరాశరాదిమౌనిభక్తియుక్తితత్పరా. 99

గద్య. ఇది శ్రీమత్కాళీవరప్రసాదలబ్ధలబ్ధవర్ణవర్ణనీయకవిత్వధౌరేయ పెదలింగనార్య గర్భార్ణవపూర్ణిమాత్రేయ గురువరాచార్యపదారవిందమిళిందాయమాన సకలవిద్వజ్జన విధేయ రుద్రయనామధేయప్రణీతం బయిననిరంకుశోపాఖ్యానం బనుమహాప్రబంధంబునందుఁ ప్రథమాశ్వాసము.

శ్రీ ర స్తు.

ని రం కు శో పా ఖ్యా న ము.

ద్వితీయాశ్వాసము.


పతిసాయక సుమన
శ్రీశ్వపద నిర్ఘాతశమనసింధురవరదై
త్యాపహ హిమవద్భూభృ
ద్భూపాలమహేశ కందపురసోమేశా. 1

గీ. అవధరింపుము తత్త్వవిద్యావివేక, దళితకామారిరిపువర్గకలహుఁ డైన
పులహుఁ డిట్లని పల్కె నాభూవరేణ్యు, శేఖరునితోడ వచనవైచిత్రి మెఱయ. 2

క. వినుభూపాల ధరాసుర, తనయునిమహిమంబు లెన్నఁదరమా విద్యా
వననిధి హరివరలబ్ధుం, డనఘాత్ముఁడు తొల్లిజన్మమం దని తెలియున్. 3

సీ. వేదముల్ ద్రుహిణాననోదయం బగునాఁటఁ గొదువఁ దీర్చుకొనుటకొఱకు వచ్చె
నన శాస్త్రములు వాని వెనువెంట నంటుచు సందియంబులు దీర్చుకొందు మంచు
వచ్చెనో యనఁగను వానివీఁకనె పురాణములును సంశయాంశములు వీడ
వచ్చెనౌరా యన వరగుణప్రౌఢిమ తావచ్చి ప్రౌఢగాఁ దలఁచె ననఁగఁ
గీ. జదువఁజూడఁగ విన మది కొదువునంత, వేదశాస్త్రపురాణాదివిద్యలెల్లఁ
దనరె హరిలబ్ధ మగునట్టిజననమహిమ, వాని కేమిటఁ గొదు వెన్న వశమె భూప.

క. అదిగనుక నన్నివిద్యలు, పదఁపడి చతురత్వ మొందెఁ బాల్యమునందే
మొదల హరిమహిమ వానికిఁ, బిదపన్ హరిజన్మబలము పెనఁగొనె నటులన్. 5

చ. ఉడుపతిజాటజూటసరిదుద్యదభంగతరంగనిస్వనా
జడిమపరాభవిష్ణుతరశబ్దసమగ్రత నాఖిశాస్త్రముల్
దడయ కుపన్యసింప విబుధప్రకరంబులు వచ్చి సందియం
బడుగనలేరు ధీకృతికి నర్హులు లేరు ధరాతలంబునన్. 6

క. ఈరీతి నతఁడు విద్యా, పారీణత సంగ్రహించి బాల్యమునందున్
జారుతరకీర్తి దిక్కుల, నారూఢిగఁ బర్వఁజేయ నాసమయమునన్. 7

ఉ. భూవలయంబునం గలుగుభూసురసంఘము లేగు డెంచి వి
ద్యావిభవంబు చూచి యితఁ డంబురుహాసనమూర్తి గాక భూ
దేవకుమారుఁ డే యని మదిం దలపోయఁగ నంతలోపలన్
యౌవన మంకురించె వసుధాధిపవిప్రకుమారమౌళికిన్. 8

గీ. బాల్యసంపూర్ణభావంబు పాయఁబాయఁ, దరుణయౌవనలక్ష్మి నర్తనము సూపె
నధికతరమైన తెరతీసినంతలోనె, బిత్తరముఁ జూపుపాత్రరకత్తె వోలె. 9

సీ. తొలుతఁ దుమ్మెదలతోఁ దులదూఁగు నెఱికురు లేరీతి నుండుఁ గౌమారవేళ
మునుపు తామరలకు మొనఁజూపు తెలికన్ను లేవిధంబున నుండు యౌవనమున
మొదలఁ జందురునందుఁ గొదువ లెన్నెడునాస్యపద్మ మేగతినుండుఁ బ్రాయమునను
మున్ను బంగారు పెంపు హసించు దేహ మేవైఖరి నుండు మేల్వయసునందు
గీ. నీవె తలఁపోసి చూచుకొమ్మా వివేక, శీలు నే వర్ణనము సేయఁ జాల వాని
మహితసౌందర్యలీలల మన్మథుండు, యక్షరాజాత్మజుండు జయంతుఁడందు. 10

ఉ. ఆతరుణావనీసురుఁ డొకప్పుడు వీథికి రా విలాసినీ
వ్రాతకఠోరధైర్యకుధరంబులు తుత్తుమురై చనం దయా
ర్ద్రేతరవృత్తి నేయునతఁ డింటికిఁ బోవ నిరస్తచాపుఁడై
చేతులు తీయఁగా మరుఁడు నెజ్జపయిం బడు భూవరోత్తమా. 11

ఉ. చక్కనివాఁడు నై మిగులఁ సన్నుతికెక్కిన యౌవనంబు నై
దిక్కులఁ బిక్కటిల్లుజగతీసురతేజము నై తలంప నే
యక్కఱ లేనికాఁపురము నైనధరాసురసూనుఁ డెంచఁగాఁ
జక్కరవింటివాని నెకసక్కెము లాడఁడె భూవరాగ్రణీ. 12

ఉ. ఆరమణీయయౌవనవయఃపరిపాటి నతండు వైదికా
చారముఁ గట్టిపెట్టి బహుశాస్త్రపురాణపరిశ్రమంబు ని
స్సారముగాఁ దలంచి విటచర్యకుఁ జిత్తముఁ జేర్చి దుష్క్రియా
శూరత కిట్టివార లెడసొచ్చుటఁ గంటిమొ వింటిమో నృపా. 13

క. రాజా యేమని చెప్పుదు, నాజగతీసురుని మొదలియణకువణకు ధా
త్రీజనులు రోయునప్పటి, యోజన కాశ్చర్యమయ్యె నొకపవ్వత మై. 14

చ. ధరణిసురాత్మజుండు గుణధన్యుఁడు వీఁ డని పెద్ద లెన్న నా
దరణముతో నుతింప సముదంచితకీర్తిసమృద్ధి నంత శే
ఖరమగు పెల్ల నంత ఘనకల్మషవృత్తికిఁ దెచ్చెఁ జూడుమా
పురుషులభాగ్యముల్ జిగురుఁబోఁడులచిత్తము నెట్లుమాఱునో. 15

సీ. వమలునీర్కాఁవిదోవతులు గట్టుటమాని ప: పెంపుఁజల్వదోవతులు మరగె
దళముగా గోపిచందనము పెట్టుట మాని తిరుమణి కొనగోర దిద్దఁ జొచ్చె
గడితంపుమేలుపచ్చడము గప్పుట మాని దుప్పట్లు సైకాలుఁ గప్పఁ దొడఁగెఁ
బ్రతివాసపంచాంగపఠన సేయుట మాని కొక్కోకశాస్త్రంబు గోరఁగఁ జివికె
గీ. బ్రహ్మకులవర్యసాహచర్యంబు మాని, చేరి కాముకసంసర్గసేయఁ బూనె
సమిధలకు నేడకేడకేఁ జనుట మాని, తొడఁగె నేప్రొద్దు లంజమందులకుఁ దిరుగ.

సీ. అటువంటివాఁడు గాఁ డతఁ డంచుఁ బరు లెంచ నెఱుఁగరాకుండఁగఁ దిరిగితిరిగి
వినఁగలఁ డీమాట యనుచు సందేహింపఁ గడల సంశయముగా నడచినడచి
కాఁబోలు నని విన్నకన్నవా రెన్న నేర్పునఁ గని యానలు వోయివోయి
తప్ప దాతఁడు విటధర్మంబువాఁ డనఁ జతురకాముకవృత్తి జరపిజరపి
గీ. చలి విడిచినాఁడు నాఁటికిజగ మెఱుంగ,నతఁడు మెలఁగంగఁ దొడఁగెనారాయనంగ
శాస్త్రపారీణతాసముజ్జ్వలభుజంగ, తత్త్వ మితనికి ఘంటాపథం బనంగ. 17

చ. పరువడి మిత్రసంతతికిఁ బంచశరోపనిషద్రహస్యముల్
నిరతముఁ దెల్పుచుండుఁ గమనీయతరస్వరమాధురిన్ సవి
స్తరసురతాగమైకపథచారి యనన్ విటుఁ డయ్యె మేలుగా
ధరణిసురాత్మజుండు నిజధర్మముఁ దప్పఁడొకింతయేనియున్. 18

ఉ. చూపులు వారకామినుల చొక్కపుగుబ్బలపై దువాళపుం
గోపులు సూప రూపమునఁ గోయిలమూఁకలఁ బచ్చవిల్తుఁబూఁ
దూపులు దాఁచి దేహలతతో విహరించెడుమారుఁడో యనన్
మాపులు గాఁగ భూసురకుమారుఁడు నిచ్చలు వచ్చు వీథికిన్. 19

సీ. చల్లడ మామీఁదఁ జలువఁబట్టినదట్టి దలిమంపుమప్పటి దానిమీఁద
మొల జమదాళి చాయలపిడియంబు చేఁ బడగసూరియుఁ జిల్లబటువు చేతఁ
దనువున మంచిగందము దానిపై గందపొడి యందుమీఁద కప్పురపురజము
వలకారి సిగతాయెతులు దానిపై జాజివిరు లందుపై నొంటిపొర రుమాలు
గీ. మీఱు ఘనసారతాంబూలసౌరభప్ర, వాహవహగంధవాహప్రరోహమోహ
వశవిశాలేక్షణాజనస్వాంతుఁడగుచు, రాత్రులఁ జరించుచుండు నాబ్రాహ్మణుండు. 20

సీ. జాఱినవెండ్రుకల్ సవరించికట్టిన పసిఁడిబ్రాఁతరుమాలు దుసికిలంగ
నిదురచాలమి మాంద్యమొదవఁ జూచెడుకన్ను లరవిరికెందమ్మివిరులు దాల్ప
వాఁడు జూపినలేఁతవాతెఱ పలుదాఁకి జిలుగుటెండలఁ జిమచిమయనంగ
చలిపెదుప్పటి వల్లెవాటు జాఱి యొయారి చిటులుగందపుఁబూఁత చెలువమమర

గీ. మారశాస్త్రాధికారదుర్వారవార, వారిజాస్యాతిపారవశ్యవచనరచన
కృతపరీరంభసంభోగకేళిఁ దేలి, వీథిఁ గేతెంచు రేపటివేళ నతఁడు. 21

ఉ. చూపరవుట్టునప్రమితశోభితమౌక్తికపద్మరాగముల్
తాపనఁ జేసినట్టిజిగిదంతపుమిద్దియలందు నక్షవి
ద్యాపటిమంబు సూపు వెలయాండ్రను దాను వినోదలీలఁ బా
రా పది దచ్చి యిత్తిగ దుగా యని పన్నిద ముగ్గడించుచున్. 22

సీ. కొదమచందురువంటినుదుటఁ గస్తురినామ మొఱపు మించఁగ దిద్దు నొక్కరితకుఁ
జిమ్మచీఁకటి గ్రమ్ము క్రొమ్ముడి గొజ్జంగ లొనరఁగాఁ దుఱుమువే ఱొక్కరితకు
జక్కవకవవంటిచన్నులహారంబు లొయ్యఁగా దీర్చు నొం డొక్కరితకు
మించుఁదీఁగెకు మించుమేనఁ గప్పురగందఁ మొప్పఁగా నలఁదు మఱొక్కరితకు

గీ. నొకతె చెక్కులపై మకరికలు వ్రాయు
నొక్కతెకు మెల్ల జడ తీలు చిక్కుఁ దీయు
నొక్కపని యెప్పుడును గల్గియుండుఁ గార్య
భరము లే దనఁగూడ దాబ్రాహ్మణునకు. 23

క. వారాహము వారణగిరి, వారాన్నిధి వారణాశి వారణవరదున్
వారాంగనాజనస్మర, ణారూఢి న్మరువఁ డాతఁ డనఘుఁడువోలెన్. 24

సీ. నిగమశాస్త్రంబులు నేర్పినగురువుఁ గన్గొన నెన్నఁడును లేనికోప మెత్తుఁ
దీర్థయాత్రాపరాధీనులఁ గనుఁగొన్న మది నెన్నఁడును లేనిమంట పుట్టు
వైదికాచారప్రవర్తిష్ణు నీక్షింప నిల నెన్నఁడును లేనియేవ గలుగు
శమదమాధికుఁ డైనసన్న్యాసిఁ గనుఁగొన్న మూను వెన్నఁడును లేనికనరు దోఁచు

గీ. సంధ్య యన్న శిరోవ్యథ సంభవించు, భస్మధారణ మన్నఁ దీవరము వొడము
దేవపూజావిధానంబుఁ దీర్చు మన్న, నేబ్ర ముదయించు నాబ్రాహ్మణబ్రువునకు. 25

సీ. తలిదండ్రులకు సమ్మతంబుగా నతిథిసత్క్రియ యటంచు నొకింత గిలుబుఁ జేయఁ
బొరుగూళ్లఁ గలమాన్యభూముల ధాన్యంబుఁ గ్రయవెట్టి విడుచుఁ బరస్పరంబుఁ
దనపైఁ బరామర్శ దప్పియుండుకు లెంకింగి దొడ్డసొమ్మైన దొంగిలించు
నప్పచెల్లెండ్రపై నాదరంబులు సూపి, యరణముల్ గొనిపోయి యపహరించు

గీ. బలపమును గత్తియును బూని ప్రజలయిండ్లఁ, గన్నవెట్టని దొక్కటేకాని కొదవ
కడమదుర్వృత్తు లన్నియుఁ గఱచె నతఁడు, లంజతల్లులచేతిమల్ల టకుఁగాఁగ. 26

వ. మఱియు నొక్కవిశేషంబు గల దాకర్ణింపుము. 27

గీ. అఖిలవారాంగనామనోహరవిహార, నిరతుఁడై నైన నందులోఁ నిరుపమాన
గానపరిణతచంపకగంధి యనెడు, వాలుఁగంటికి మిక్కిలి మేలువాఁడు. 28

క. మరుఁడేల చంద్రుఁ డేటికి, మరుఁడంకుర మేమిటనికి మనుజేశ్వర యా
తరుణి కడగంటఁ గాదే, పురుషుల స్థైర్యంబు లేమ హా స్మరించెపన్. 29

చ. అమృతరసంబు లుట్టిపడ నాలతిఁ జేసినవీణలోపలన్
దుమదుమగా వచోమహిమ దోఁపఁగ గీతముఁ బాడుచున్న న
క్కమలదళాయతేక్షణ నఖంబులఁ గిన్నర మ్రోయఁ జేసినన్
దమకము పుట్టకుండ జనతాహ్లాదయంబులు జాతఁ జేసెనే. 30

చ. పలుకక యుండె నేని సీతపంకజలోచన యాపకంబు పై-
జిలుకకయుండె నేని విటశేఖరులన్ గరుణావిదూరుఁడై
యలుగులపాలు సేయఁ విషమాస్త్రుఁడు తత్తరుణీలలామ లో
నలుగుట కాదు ప్రాణముల కల్గుట దేహవిసర్జనార్థమై. 31

క. అది గనుక దివిజవేశ్యల, సదనంబుల నున్నమానిసంతతితలఁపుల్
గుడిగుంపులు చేసి మథిం, పదె యవకాశంబు గలుగ స్వర్గమునందున్. 32

సీ. వాలుఁగన్నులచేత వలలఁబెట్టుటె కాక యభ్యసించిన దొక్క యదటుఁజూపు
ముఖచంద్రరుచులచే ముల్లుపెట్టుటె కాక సంతరించిన దొక్క వింతనవ్వు
బటువుగుబ్బలచేత భ్రమలఁ బెట్టుటె కాక సంఘటించిన దొక్క జాఱుఁబైట
వెలిద్రొక్కు సిగ్గుచే వెతలఁ బెట్టుటె కాక యలవరించిన దొక్క కులుకుఁబలుకు
గీ. గాఢయౌవనమున గాసిపెట్టుటె కాక, నేర్చుకొన్న దొక్క నెఱతనంబు
తరుణివిభ్రమంబుఁ దలపోయ శక్యమే, ధాత కైన వాని తాతకైన. 33

సీ. సాహిత్యమార్గంబు చౌకఁజేసిననాఁడు సంగీతమునఁ బ్రీతి సల్ప నేర్చె
సంగీతవైఖరి సమ్మతింపనివేళ నింపుగా వీణవాయింప నేర్చె
వీణావిరావంబు వెగటుదోఁచినయప్డు సొగటాలవేడుక చూప నేర్చె
సొగటాలపైఁ గోర్కి సుదతి వచ్చినయంత వింతమాటల గారవింప నేర్చెఁ
గీ. జదువఁ బాడంగ నింతంత చతుర గాదు, వీణవాయింప నింతంత జాణ గాదు
జూద మాడంగ నింతంత జూటగాదు, ప్రతిభ పల్కంగ నింతంత ప్రౌఢ గాదు.

చ. తగవరి మాటకారి నయధన్యపదార్థముపట్ల మిక్కిలిన్
దెగువరి కంతుకేళిఁ గడిదేఱినజాణ రసజ్ఞకోటిచేఁ
బొగడఁదగఁగాంచినట్టిగుణభూషణ ముద్దులగుమ్మ దానికిం
దగనిది చేసె నానలువ దారుణనిస్వనఝుల్లి తల్లిగన్. 35

గీ. ఆవధూమణి కాశించి యరుగుదెంచు, నిటుల మర్దించుకాంతు నవ్వేలఁదిమాత
వరనిధానగ్రహార్థులై వచ్చువారి, దుస్సహాటోపమున మొత్తు దుర్గవోలె. 36

క. తుదినుండి మొదటిదనుకం, గొడవలె పచరించు సాధుగుణ మించుక లే
దది చెఱచిన కాఁపురుషులు, పదిలక్షలు గలవు సొమ్ముపైఁ గోరికచేన్. 37

క. లక్షయుఁ నిచ్చిన నది నిర, పేక్షత నపహరింప దర్థ మిమ్మనక దయా
దాక్షిణ్యంబులు శూన్యము, రాక్షసి పుట్టినది విటులప్రాణములు గొనన్. 38

క. ఆకంబుకంటెఁ జూచిన, నేకొలఁదులవారి కైన నించుక మోహో
ద్రేకంబు పుట్టు టరుదా, భీకరవర్తనులసుఖము పెదతలఁ బట్టున్. 39

ఉ. కాంచనభూషణాంబరసికాయము నిచ్చలు నిచ్చి యైన మె
ప్పించుకొనంగలేఁ డలకుబేరతనూభవుఁ డైన నెల్లి చె
ల్లించెద నన్నఁ బోవిడదు లేఖకులాధిపసూను నైన న
త్యంచితశక్తి నేపగిది దాని జయింతురు కోడెకాండ్రగిన్. 40

సీ. నిర్ణిద్రదారిద్ర్యనిరుపాధియుతసిద్ధ సంజాతహృద్భల్లి లంజతల్లి
కామితార్థవితీర్ణకర్ణాయమానపల్లవలోకపటుఝిల్లి లంజతల్లి
నిజశాసనోల్లంఘనజిఘృత్సుకామిలోలకురంగచయభిల్లి లంజతల్లి
శాంబరీచంగభుజంగకృత్యవివేక పుంజభూరుహావల్లి లంజతల్లి

గీ. బహువిఘ్నోపాయచణపంచభద్రభద్ర, కుంజరమృగాధిపమతల్లి లంజతల్లి
నిఖిలవిటజనారంభముల్ నేలఁ గలప, నంజ కరుదెంచుపెనువెల్లి లంజతల్లి. 41

సీ. పిడుగుచందమ్మునఁ బడి మోదు తెరువాటుకాని కైన నొకింత కరుణ పుట్టు
బహుధనాపేక్షచే బాధించునృపతి కైనను జనించు నొకింత కనికరంబు
చేరి కన్నదభూమిఁ జెఱపట్టుపాశ్చాత్య నృపతి కైన నొకింత కృప దలిర్చు
నతిపాతకుల నొంచుయమకింకరుల కైనఁ గందళించు నొకింత కారుణికత

గీ. యసమసాయకసమరకర్మాంతరాయ, కరణపారీణవాక్క్రియాగౌరవమున
నఖిలవిటకోటిధన మెల్ల నపహరించు, లంజతల్లికి దయలేదు లక్ష యైన. 42

సీ. కాలకూటమునందుఁ గలమేలువిస మెల్ల రాలలోఁ గల్గుకార్కశ్య మెల్లఁ
బైశాచసమితిలోపలివికారం బెల్లఁ గపికోటిలోనుండుకాంక్ష లెల్ల
నెలయేళ్లలోన వర్తిలెడువక్రత లెల్ల మయశంబరులలోనిమాయ లెల్ల
ధార్తరాష్ట్రులలోనఁ దనరుమచ్చర మెల్లఁ బంచపాతకులలోఁ బాప మెల్లఁ

గీ. దీసి విటదోషరాశిచే ద్విగుణిఁ జేసి, యనృతపంకంబులోఁ గల్పి యశుచిభావ
రసముఁ జిల్కించి నిర్మించె బ్రహ్మకృపణ, తరుణహృద్భల్లి యగులంజతల్లి గాఁగ.

గీ. వేము పండ తున్న విషసమావిష్టంబు, పండె నేని మధురఫలయుతంబు
పండ్లు రాలునపుడు పణ్యావృద్ధ విషంబు, వేశ్యమాత విషము వేమువిషము. 44

గీ. లంజతల్లులరీతి యీలాగు కింకెం,తలఁప నది లంజతల్లిమాత్రంబ కాదు
కపటతరవృత్తి ప్రత్యక్షకాలకూట, మాజరఖికూఁతుఁ దగిరినాఁ డాఘమండ.
సీ. ఒరపాయె జిలుఁగసన్నరుమాలు సొబగంచు విపరింప నిదె పట్టుఱవిక కనును
జెలువాయెఁ గ్రొత్తసందులవస్త్ర మని యెంచికొన నిదే పయ్యంటకోస మనును
జెలువాయెఁ నునుఁజెంపసిగపట్టుబొం దంచుఁ దలఁపింప నిదె జడత్రాటి కనును
బాగాయెఁ గుసుమపూఁబసిమిదుప్పటియంచుఁ గనుఁగొన్న నిదె కొమ్ముకాని కనును
గీ. వజ్రవైడూర్యవరనీలవనజరాగ, వార మది వాని కెంత ప్రత్సార మంతె
ప్రాణ మైన నొసంగు నేపాటి దైన, నడగనిదె పాప మాధవ్యాయతాక్షి. 46
క. ఈరీతి నతఁడు దుర్వ్యా,పారంబున సంచరింప బహువత్సరముల్
ధీరమతిఁ జూచి చూచి యు, వారితమగిభూప్రసన్నవదనాంబుజయై. 47
వ. ఒక్కనాఁడు త్రిభువనాశ్చర్యకరసౌందర్య యగునతనిభార్య కరుణాయత్తయగు
నత్తముందఱ నిలిచి వాసరారంభసముజ్జృంభమాణ శతపత్రపత్రచైత్రంబు లగునే
త్రంబుల నశ్రువులఁ గ్రమ్మ కరుణంబుగా ని ట్లనియె. 48
ఉ. అత్తవు సర్వలక్షణసమగ్రగుణాఢ్యవు నన్నుఁ దిట్టనుక్
మొత్తనె కాని నీకొడుకుమూఢత మానుప వేల వాఁడు రో
తొత్తులమారి యై గృహముద్రొక్కక యెక్కొకదానిఁ బూనికక్
గుత్తకు నంచు నుంచుకొని కోకలురూకలు జోక నీయఁగన్. 49
ఉ. చిత్తములోనఁ బ్రేమ విలసిల్లఁ దనూభవులక్ సమస్తలో
కోత్తరరత్నభూషణసముజ్జ్వలితాంగులఁ జేసి వారియ
త్యుత్తమధర్మవృత్తిఁ బరితోషముఁ గాంతురుగాక యిట్టిదు
ర్వృత్తిఁ జరింపగాఁ బరిభవింపక యూతురె మీవిధంబునన్. 50
ఉ. కోరికి దీరఁగాఁ గుడిచి కుంకుమసంకుమదాంకగంధ మొ
య్యారముగా నలందుకొని యాకులుఁ బోఁకలుఁ జాలునట్లు దు
ర్వారతరేచ్ఛఁ బుచ్చుకొని వారలతాంగులయిండ్ల కేగఁగా
నూరక చూచుచుండెద రయో యదలింపక మీరు మామయున్. 51
సీ. మామగా రైననుఁ కామాంధవర్తనం బోజ గాదని పల్క నుడుఁగ కున్నె
వదినె యైనను వారవనితాప్రసంగంబు లర్హమా యని పల్క నణఁగ కున్నె
బంధువు లైనను బథముఁ దప్పి చరించు టేనీతి యని పల్క మాన కున్నె
మీ రైన నీదురాచారపారీణత వలదురా యని పల్క వదల కున్నె
గీ. కటకటా చూఱ విడిచి యాకరణి ధరణి, సురకులాచారధర్మంబు చూఱపుచ్చు
సుతునిదుశ్చేష్ట లూరక చూచుచున్నఁ, బసవునకు లోటుతో నగుబాటు రాదొ.

క. మీకతనఁ గాదె యీయవి, వేకం బాయనకు నుద్భవిల్లుట మీమా
త్రీకరణ మింత యుడిగినఁ, జేకొనునే యాతఁ డింత శిష్టేతరతన్. 53

క. మీకెఱుఁగఁ గాదె తనయుని, మైకరుణఁ దలంపదో యపాత్రశ్రీచే
నైకొనరో కాక దినముల్, గోకలు మొదలైన వెన్ని కొంపోఁ డింటన్. 54

గీ. అన్నియునుఁ జూచుచుండెద నంతొ యింతొ
యంతచను మానమునకు రా నింతెకాని
నేనె పట్టెద నన్నచో నౌనె ధనము
దురిచినప్పుడు తెలియు నాసులువులెల్ల. 55

క. నాకేమి దేహసుఖము పు, రాకృతమే కాక నేఁడు రాబోనే యీ
లోకమున నేనె యరుదా, మాకోడలు గాదొ పొరుగుమంచము గాదో. 56

క. ఆలోఁగని చేతోధృతి, చేలింపక మిమ్ముఁ గూడి చెప్పితి నదియున్
జాలింపక కైశికజిత, రోలంబకదంబ యేనరుంధతిఁ గానన్. 57

తే. ఇంతనాఁడు కరగ్రహవంతురాలిఁ, జేసి తోడ్కొని వచ్చితి చెప్పినట్లు
చేయుచుంటిని గోత్రంబు మీయనుజ్ఞ, నలుపు నా కేయెడల నైనఁ దెలుపఁగలరె.

క. ఒకతెవలె నాడి యాడిం, చుకొనుట నేయిరుగు పొరుగు మాచెనొకో యు
ప్పుకుఁజప్పకుగా ననుఁ జూ, చుక నడువఁగ వలెఁ గులీనశుకసల్లాపల్. 59

క. నను నేనె పొగడికొనఁగాఁ, జన దింతియ కాని మగఁడు సంసారనివ
ర్తనఁ జేసి యిట్లు తిరిగిన, మనమునఁ గోపింప కెట్టిమగనా లుండున్. 60

వ. అని యనేకప్రకారంబుల విలపించి. 61

క. కలకంఠకంఠి మదిలో, పలిదుఃఖం బాపలేక బాష్పజలంబుల్
జలజలజల ప్రవహింపఁగ, వలవల నత్తదెస నమ్రవక్త్రాంబుజ యై. 62

వ. జనమనోరంజనఖంజన వరాంజనమిళద్బాష్పధారాప్రకల్పితానల్పసారంగమదపత్త్ర
భంగహృదయంగమకపోలంబు గా నేడ్చుచున్న నవ్వధూరత్నంబుం గాంచి సమం
చితచేలాంచలంబునఁ గన్నీరు దుడిచి సముదాత్తకృపాయత్తచిత్త యైనయత్త యి
ట్లనియె. 63

క. ఓయమ్మ యేల యేడ్చెద, వో యుజ్జ్వలబాష్పధార లుట్టిపడన్ శో
కాయత్తచిత్తనీరజ,వై యెఱుఁగుదు నీమనోవ్యథాగతి తల్లీ. 64

తే. ఏమిసేయుందు మదిలోన నెన్నఁడైన,మఱచియుండెదు దాననా మగువ వాని
కర్మకౌశల మెట్లు కాఁగలదొ కాని,యాణిముత్యము మసిబొగ్గు నయ్యె నేఁడు.

క. ఓనాతి వారకాంతా, ధీరగుణాతురుని మగుడఁ ద్రిప్ప నవశ్యం
బైనం గానిమ్ము సమ, స్తానునయాలాపసరణి నాతని దేర్తున్. 66

వ. అనియూఱడించి పలుకుచున్నంత. 67

ఉ. సంగతి నిష్ఠ నేతపము సల్పఁగ నెన్నటి కప్పెనో సులిం
చంగలదేవతాపదవి సాధునమస్కరణీయభావమున్
భంగుర మైనయాతపము వాయఁ ద్రియామయుఁ డయ్యెరో శివా
సంగమజాతపాతకము చాలక వారుణి కేఁగె భూవరా. 68

మ. అపు డంభోజహితుండు కృష్ణుఁ డనఁగా నాకాశపుంజీకుబం
డపయిన్ వేడుక నెక్కి జాఱుకొనుచుండన్ సాంధ్యరాగంపుహే
మపుఁజేలా దిగఁజాఱ వక్త్రములకుం బైఁ జాటుగా నంధకా
రపు నీలాంబరముల్ ధరించిరి సమగ్రవ్రీడ దిగ్గోపికల్. 69

చ. భిదురదిశాయశోదదివిపేరిటికృష్ణునకుగ్గువెట్టుచో
నుదరములోజగంబుల సమున్నతిఁ గాంచి పరిభ్రమించి చే
వదలిన జాఱి బోరగిలవ్రాలినమేలిమిగిన్నె బోలె సా
ముదయముఁజెంది యున్నశశి యొల్కినపాలును వోలె వెన్నెలల్. 70

తే. జారచోరప్రవర్తనజరగ దయ్యె, మండలస్ఫూర్తి దిశ లెల్ల నిండుకొనియెఁ
గానరా దయ్యెఁ బ్రతిపక్షగౌరవంబు, రాజధర్మంబు తత్ప్రకారంబ కాదె. 71

సీ. గగనసిద్ధుఁడు భస్మకక్షపాలిక గ్రుమ్మరింప వెల్వఁడుభస్మరేణు వనఁగ
రాజు విభావరీరమణిపైఁ గరనాడికలఁజిమ్మినతుషారజల మనంగ
యామినీవణిగంబుజాస్య దిగ్భిత్తులఁజల్లిన వనచూర్ణసలిల మనఁగ
కమనీయసితపక్షఘనసారతరుశిఖాత్వగ్జాతకర్పూరవార మనఁగఁ
గీ. గాసె నమృతాశనాశనకాశకేశ, కాశలోకేశవేల్లితకేశపాశ
కాశదేశబిలేశయాధీశసుప్ర, కాశసంకాశకౌముది యాశలందు. 72

వ. ఆసమయంబున. 73

సీ. తుదిగోళ్లు నున్నఁగా దువ్వి కీలించిన సిగ జాజివిరులు వాసిగ ధరించి
కమనీయనాసపైఁ గస్తూరినామంబు దీరుగాఁ గొనగోర గీఱి దిద్ది
చలువ దీర్చినసన్నవలిపెదోవతిమీఁదనపరంజిమొలత్రాఁడు హావుణుపఱచి
జంగాళముగమేన జాళువాబంగారు వ్రాఁతచందురుకావి వలువ గప్పి
గీ. కలితకర్పూరకాశ్మీరగంధసార, ఘుమఘుమామోదవిభవంబు గుబ్బతిలఁగ
గొడుగు పావాలుదొడిగిమక్కువఁజరించు, విప్రతనయుండు వెలయాంధ్రవీథులందు.

మ. ఒకలీలావతిఁ గౌఁగిలించి యవురా యోరీ యటన్నన్ గికా
గికగా నవ్వును హార మేడది లతాంగీ యంచు వక్షోజపా
ళికపై వ్రాయు నఖాంక మొక్కటెతుఁ గేళిక్ జాళికం బుప్పమా
లికఁ జుట్టంజనుఁ గానకుండ నొకప్రాలేయాంశుబింబాస్యకున్. 75

మ. శుకవాణీ యొకయేకతం బనుచుఁ దచ్ఛాత్రంబులోఁ బంచసా
యకమంత్రంబు సముచ్చరింప నిటు తా ల్మించున్ సముద్దీపిత
భ్రుకుటీకంబుగ బొమ్మ వట్టి తొలఁగం ద్రోయంగ నాయంగనల్
సఖులున్ నవ్విరి మోసపోయి తని హాసవ్యాస మేపారఁగన్. 76

క. ఈరీతి దుర్నివారవిహారంబున నర్ధరాత్రమగు నాఁకఁ బ్రమో
దారూఢిఁ దిరిగి నిజవేశ్యారత్నముకడకు నిదుర కరిగెఁ గుబుద్ధిన్. 77

ఉ. రాజముఖీపయోధరవిరాజితకుంకుమగంధలేపవి
భ్రాజితమైనదేహముఁ బ్రభాసురకాంచనచిత్రితాంచల
భ్రాజితశాటిఁ గప్పుకొని పాదము లల్లన నేల మోపుచున్
భోజన మాచరించుటకు భూసురసూనుఁడు వచ్చె నింటికిన్. 78

వ. అప్పుడు. 79

క. తడవాయె నేమి సేయుదు, నెడవాయనిసఖులతోడ నెందున్నాఁడో
కొడు కాకలిఁగొనె నంచున్, మిడుకుదయోపేత మాత మృదువాగ్జాతన్. 80

తే. చేరఁజనుదెంచి పరమలజ్జితుఁడువోలె
నమ్రవదనాబ్జుఁడై యున్ననందనునకు
నన్నపానాదు లొసఁగి నెయ్యమున నొక్క
యున్నమితపీఠమందుఁ గూర్చుండఁ జేసి. 81

క. సుతు వైదికధర్మసమన్వితుఁ జేయంగోరి చేరి నిపుణతఁ బలికెన్
శతధృతిసతిగతి నతియుత,మతి యయినతదీయజనని మనుజాధీశా. 82

సీ. వృద్ధానుసారంబు విడిచి కొంచెపుఁగాని నీతులు గైకొంటివే తనూజ
బ్రాహ్మణ్యవిభవంబు గా దంచు జాదంపుఁ గాసుల కాశించితే సుతుండ
విప్రధర్మంబెల్ల వీటిబుచ్చి విరాళి పోకలఁబో నేర్చితే కుమార
కులముగోదావరిఁ గలపి వేశ్యాసంగమాసచే గావించితే సుపుత్ర

గీ. వేదశాస్త్రప్రసంగంబు వీడుకొల్పి, పడుచుఁగూఁతలుగూయఁ బాల్పడితె తనయ
యింట నెన్నఁడులేనియీహీనవిద్య, యెన్నఁ డభ్యాసమాయెరా కన్నతండ్రి. 83

శా. లేరా భోగపరాయణుల్ జగతిలో లీలావినోదంబుగాఁ
బోరా వేశ్యలయిండ్లకున్ వివిధసంభోగార్థులై గుట్టుతో
రారా వైదికధర్మమార్గపథిక ప్రావీణముం జూపరా
యేరా తండ్రి పరిత్యజింతు రఁటరా యీరీతి సత్కర్మముల్. 84

క. కొదలం బొందనిబహులసం,పదలన్ నీతోడివారు బ్రతుకఁగ నయ్యో
ఘనదాతురుండవైతివి, చదివినదోషంబొ కాక జన్మఫలంబో. 85

క. నందను నిన్నుఁ గనుంగొను, నందనుకను నెదురు సూచు నకట సముద్రం
బిందునకుఁ బోలె జనకుం, డిందునకా నీమహత్వ మేమన నేర్తున్. 86

చ. కొడుకులు సర్వవిద్యల నకుంఠితులై సభలందు శాస్త్రముల్
దడయ కుపన్యసించి వసుధాతలనాథులచేత గుజ్జముల్
గొడుగులు గాంచి సత్యగుణకోవిదులై విహరింప సంపదన్
బొడ వగునట్టిగేహినులె పుణ్యశరీరులు గా కుమారకా. 87

క. ధారుణి నేమియు నెఱుఁగని, వారల కొకరీతిగా 'నపశ్యంపతురా
చార' మని నీవె చదివితి వు, మారా జనకానుచరణ మఱపం దగునే. 88

క. చక్కనిది కాదొ మది పెం, పెక్కినయది కాదొ కులసమీహిత కాదో
యక్కట యిన్నిగుణంబులఁ, జొక్కటుఁ మగుసతిని విడువఁ జూతురె తండ్రీ. 89

క. రతి గద యాకృతి మతి భా, రతి గద హైమవతి గద నిరంతరసమసం
భృతి పతియందు రతి నరుం, ధతి గద యిన్నియును గలవు తావకసతికిన్. 90

వ. అని పలికి నిజవచనరచనాంగీకారహృదయుండునుం బోలె నవ్వారాంగనాధ్యానపరా
ధీనమానసుం డై ప్రత్యుత్తరం బీక యున్నకుమారు నున్నతాకారు వేమాఱు గారవిం
చుచు సముచితకాంచనచిత్రితాంచలంబు లగుచేలంబులు గట్టుకొన నిచ్చి యమంధర
గంధబంధురసౌగంధికధురంధరచికురబంధురుం జేసి గంధంబు పూసి వధూగృహం
బునకుం దోడ్కొని పోయి యిట్లనియె. 91

క. ఇదిమొదలు వారకాంతా, సదనవ్యాపారచింతఁ జాలించి సన
మ్మదగతి సంసారస్థితి, వదలక చరియింపవయ్య వైదికమణి వై. 92

గీ. అనుచు జనయిత్రి నీతివాక్యప్రసన్న
హృదయుఁ జేసితి సుతు నంచు నరిగె నతఁడు
ప్రొద్దు వోయిన దని తలారులకు వెఱచి
యొకవిధంబున నారాత్రి యుండఁ దలఁచె. 93

వ. అంత. 94

మ. జలకం బాడి మణుంగు గట్టి వరభూషాసంఘముల్ దాల్చి చెం
గలువల్ కొప్పునఁ గీలుకొల్పి రతికాంతుం జేర నేతెంచెఁ ద
త్కులకాంతామణి వారసారసముఖీదుర్వారమారావహా
త్కలితాఘూర్ణితమానసుం డయి కడుం దాపించుప్రాణేశ్వరున్. 95

క. చనుదెంచి యతనిమోమునఁ, గనికర మొకకొంత యయినఁ గానక యపు డ
వ్వనజాతనయనసాధ్వస, మునుసిగ్గును మానుషంబు ముప్పిరిగొనఁగన్. 96

మ. అలివేణీమణి సిగ్గుచేత నతవక్త్రాంభోజ యై రెండుచే
తుల బాగా లొసఁగంగఁ బోయినఁ గృపాదూరీకృతుం డై ఘన
జ్వలనజ్వాలకరాళ మైనయొకనిశ్వాసంబుఁ గావించి య
వ్వలి మోమయ్యె రుచింతురే కులసతుల్ వారాంగనాభోక్తకున్. 97

సీ. లేమవో గృహిణిపై మోదంబు లోకాపవాదంబునకు నైనవణఁకవలదె
కాదువో సంసారకాంక్ష మేనికి దాని వినయసంభృతి కైన వెఱవవలదె
యాదువో దయ్య మాయిభకుంభకుచపొందు జననియానతి కైన జడియవలదె
రాదువో మనసు వారవిధూవిలగ్న మై కులకాంత యని యైనఁ గొంకవలదె

తే. కారుణికభావమాత్రవిదూరదుర్ణి, వారహృదయాబ్జుఁ డై యాపయోరుహాక్షి
వీడె మీయంగఁ బోయిన విరసముద్ర, నవలి మోమయ్యె నతని నే మనఁగవచ్చు.

క. తమకంబులేక కారు,ణ్యముఁ జూప కతఁడు కులాంగనాపరవీక్షా
విముఖత్వ మిట్లు చూపిన, గుమగుమమని శోకవహ్ని గుబ్బతిలంగన్. 99

మ. అకటా యింతకుఁ దెచ్చెనే యనుచు నత్యాపన్న యై జాలవ
ల్లికలో వీడియ ముంచి పంచశరకేళీవాంఛ చాలించి చం
పకగంధిన్ దనలోన మెచ్చుకొనుచుం బద్మాసనుం దిట్టుచున్
వికలం బైనమనంబుతో నిదురఁ జెందెం దత్సమీపస్థలిన్. 100

మ. తలకుం దల్లడమందుఁ దాల్మి వదలుం దాపించుఁ గోపించుఁ నీ
తులు వల్లించిన తల్లిమీఁద విధికిం దుర్వారు లెవ్వారనున్
దలయూఁచుం దనబుద్ధిహీనతకు నాథాత్రీసురుం డప్పు డా
వెలయాలిన్ వలయాలిమత్కరయుగన్ వీక్షింపఁగా లేమికిన్. 101

క. వాఁ డానాలుగుగడియలు, నేఁడాదిగఁ గడపి సూర్యుఁ డిఁకఁ దూర్పునకున్
రాఁడో యని తలఁపోయఁగ, మూఁడవజా మయ్యె నంత మోద మెలర్పన్. 102

శా. పాయంజొచ్చె విలాసినీసురతసౌభాగ్యంబుచేఁ దారకల్
మేయంజొచ్చెఁ జకోరపంక్తులుగడుం బ్రేమన్ శరచ్చంద్రికల్
దూయంజొచ్చె మరుండు లేఁజిగురుగుత్తుల్ జంక నింకింపుచున్
గూయంజొచ్చెఁ దృతీయయామకృకవాకుల్ కొక్కొరోకోధ్వనిన్. 103

చ. వనరుహబాంధవుండు పగవాఁ డరుదేఁగలఁ డింకఁ బోదమా
వనమున కన్నసాధువనవాక్యము లొక్కచకోర మార్తితో
విని తమిదీఱ వెక్కసము వెన్నెలముద్ద భుజింపఁ బోయి గొం
తునఁ బడవేసికొన్నహిమతోయ మొసంగిరి నెయ్యు లయ్యెడన్. 104

ఉ. అప్పుడు విప్రసూనుఁడు రయంబునఁ బానుపు డిగ్గి వేడ్కతోఁ
జెప్పకు మింక నొక్కరికిఁ జేరెద నంచుఁ దలంచువేళ లా
గొప్పఁగ ధౌతచేలము సమున్నతలీల ముసుంగువెట్టి నీ
ర్గప్పిననివ్వుచందమున రాజనిభానన నిద్రవోవఁగన్. 105

శా. ఔరా దైవము దెచ్చిపెట్టె ననుచున్ సామోదచిత్తాంబుజుండై
చేరంబోయి ముసుంగుఁదీసి కడువైచిత్ర్యంబు మీఱన్ దురా
చారాగ్రేసరుఁ డాఘరాసురుఁడు కాంక్షన్ నల్లపూ సాదిగా
నారామామణిసొమ్ము నాఁచుకొని వేశ్యావాటి కేగె న్నృపా. 106

శా. నీడాంతంబులనుండి పక్షులు మెడల్ నిక్కించి నల్దిక్కులన్
జూడన్ దుమ్మెదగాణ పాడఁ దెలిమించుంగూడ నక్షత్రముల్
మేడన్ నిష్ఠురమంపువీడఁ గమనుల్ మీనాంకుతోఁ గూడఁ గ్రీ
డాలంబమ్ములు వీడనాడఁ దమితోడం జెల్లవాఱె న్నృపా. 107

క. తమి తీఱె రమణరమణుల, తమి తీఱెన్ సాంధ్యరాగధారాళరుచుల్
గమిగూడె రథాంగవిహం, గమి గూడెం బ్రాణనాథు గాఢప్రేమన్. 108

సీ. బటువుగా నాకాశబౌద్ధచూడామణి పెట్టినకుంకుమబొట్టనంగ
సమయవర్తిక సురేశ్వరదిశావిపణిలంబిత మైనలత్తుకబిళ్ల యనఁగ
నఖిలజగత్ప్రాణహరణకాంక్షఁ బురారి కెంగేలఁ బట్టినకేడె మనఁగ
బహువిహంగమకులాస్పదవిష్ణుపదవటప్రథమదిక్శాఖాగ్రఫల మనంగ

గీ. వాసవాశాధరాధరవ్యాసమౌని, వల్లభుఁడు 'నదైవం కేశవాత్పరం' బ
టంచు నెత్తినహస్తారుణాబ్జ మనఁగ, భానుఁ డుదయించె దేదీప్యమానుఁ డగుచు.

వ. ఇట్లు సూర్యోదయం బయ్యె నంతకు మున్న యన్నామమాత్రబ్రాహ్మణకలాపకోకి
లాలాపదురాపస్వాపసమాపసమయసమాలోకితాశేషభూషావిశేషవర్జిత ప్రతీ కయై
సొమ్ము వోవుటకు నొకింత చింత లేక యతనివివేకహీనతకు దుఃఖింపు చుండె నిట
నతండును బ్రకటితవిటఘటాటకహాటకసంఘాటసముచ్చాటననిరాఘాటం బైనవేశ్య
వాటంబు చేరి యందుఁ బ్రకల్పితమోహం బగుచంపకగంధిగేహంబు చొరంబడి
పోవుసమయంబున. 110

ఉ. నిద్దుర మేలుకాంచి రమణీయతఁ బూర్ణసుధామరీచికిం
బెద్దఱికంబు దెచ్చుతనమెచ్చులమోము నిషేచనక్రియం
దద్దయుఁ గారవించి ప్రమదంబున నద్దముఁ జూచి నామముం
దిద్దుచు నున్నయన్నమితదీప్రకుచం గని చేరఁబోవఁగన్. 111

మత్త. మత్తకోకిలవాద విప్రకుమారమన్మథుతోడ వే
షోత్తరంబుగ నిట్లు పల్కె సముజ్జ్వలస్థితి నోరి నక్
షత్రజాతగపాపిపాలుగఁ జేసి యన్యవిలాసినిన్
దత్తరంబుగఁ బోయి కూడితి దాని కే మని పల్కఁగన్. 112

క. ఆమాట విని విధమాయా, స్తోమపుఁ బలుమాట గాఁగఁ జూడక వాఁడా
యామన్వయప్రవర్తన, కోమలి కెఱఁగించెఁ బూస గ్రుచ్చినరీతిన్. 113

వ. అదియు విశ్వసించినదియుంబోలెఁ దదీయవచనంబు నాకర్ణించి నిరంతరసౌఖ్యాం
బుధి నతనిం దేల్చుచుఁ జిత్తంబుఁ దల్చుచుఁ గొన్నిదినంబులు గడపె నంతట. 114

సీ. దేవాదులకు మ్రొక్కు తీఱ దాయె నటంచుఁ జెల్లింపుచును దానితల్లి కొంత
యేరి కెద్దులు దూగ మే మింక నిడు మంచుఁ దమకించి దానిసోదరుఁడు కొంత
యంగడి నేమేమొ యమ్ముచున్నా రంచు గాండ్రలై దానిచెల్లెండ్రు కొంత
యన్నరో రాదాయె వన్నెచీర యటంచు వావిఁ దెల్పుచు దానివదినె కొంత
గీ. యక్కతోడు సుమీ వాకు ముక్కరైనఁ, జేసి తెప్పించు మని దానిదాసి కొంత
మెల్ల మెల్లనఁ జేరి సొమ్మెల్ల నిట్లు, గుల్లగుట్టంగఁ దిని తల్లడిల్లఁ జేయ. 115

సీ. అత్తవా రిచ్చినయపరంజిఘంటీలు సంశయింపక వేగఁ జదువఁ బెట్టెఁ
దండ్రి చేయించినదర్భాంగుళీయకం బావృత్తి గాఁగఁ దా నమ్ముకొనియె
మేనమామ ప్రియంబుతో నొసంగిన పైఁడిమొలత్రాడుఁ బ్రాఁతయప్పులకుఁ గట్టె
జనని చేయించినజాళువాతాయెతుల్ వడ్డిలెక్కకుఁ జిందువందుఁ జేసెఁ
గీ. దులసిపోఁగులు మొదలుగాఁ గలుఁగు వెట్టి, చిక్కుబాకీలు పిదప నిశ్శేష పఱచెఁ
బ్రతిదినము దానిసంసారబాధలెల్ల, నెత్తుకెత్తుగ నడపె దుర్వృత్తి నతఁడు. 116

క. ఈతీరున వారపయో, జాతముఖిన్ దుర్నివారసంభోగకళా
చాతురి రాత్రిందివములుఁ, బాతరలాడించి గర్భవతి నొనరించెన్. 117

మ. ఒకనాఁ డాధరణీసుపర్వుఁడు తదీయోదగ్రగేహాగ్రవే
దికపై నొక్కఁడు పట్టితెచ్చినగతిన్ దీనత్వ మేపార న
వ్యకపోలంబున హస్తపద్మ మిడి నమ్రాస్యాంబుజుం డై కకా
పిక లైనట్టి మనంబుతోఁ గృపణతాభీతిన్ విచారింపఁగన్. 118

సీ. కీలుగుజ్జుపుఁగాళ్లపోలికి హాతశేషదంతద్వయంబు నర్తనము సలుపఁ
గల్లబాసలచేతఁ దెల్లవాఱినచేతు లతివిపాకసితాబ్జ మనుకరింపఁ
గుసుమాస్త్ర తమటంపుఁగోడుపులో యన ప్రేలుఁ జన్నులు నాభిపార్శ్వమునఁ దనర
గుమిడికంబులరీతిఁ గొనలు వంగినబొమల్ పరచాటు కన్నులపై నటింప
గీ. దుంటివిడియంబు పలుతుంపురులు చలింప, నింటిబిడ్డలపైఁ బెట్టి కంటసంబు

లాడుచును వచ్చె విటసమూహావిలంఘ్య, మానసానాపచోర్మిళ్లి దాసితల్లి. 119

వ. ఆయ్యవసరంబున. 120

గీ. అధికతరరోషభీషణవ్యాఘ్రిఁ జూచి, బెగడి నలుదిక్కులకుఁ బోవుమృగమువోలె
సందడింపుచు వచ్చునాజరతిఁ జూచి, ధారుణీదేవతనయుండు తల్లడిల్లె. 121

క. వచ్చెఁ గద విటులపాలిటి, చిచ్చుఱపిడు గింక నేమి సేయుదు ననుచున్
ఱిచ్చపడి యంతలో ధృతి, దెచ్చుక రక్షకుఁడు నాకు దేవుఁడె యనుచున్. 122

సీ. అల్లంతటనె రాఁగ నావలి కంతలో దాఁటలేనైతి నెచ్చోటికైన
మునుమున్న తెలిసి యీముదివరాటమునకై కొంచురా లేనైతిఁ గోకవాక
మోసపోయితి దీనిమంతవాటునకైనఁ జేకూర్పలేనైతి రూకరుట్ర
దాసీజనులకైనఁ దగఁజెప్పి యూరలేఁ డనిపించలేనైతి హాణువుదప్పి

గీ. తొలుత నే బొంకినట్టిబొంకులు సహస్ర, సంఖ్య లవి యెల్లఁ దలఁచి రోసమున నేఁడు
వచ్చుచున్నది మాటలవశముగాదు, ధూళిదర్శన మే మైన దొరకదయ్యె. 123

వ. అని యనేకప్రకారంబుల వితర్కించి. 124

మ. ధరణీనాథ దరిద్రతాపితజనవస్త్రస్ఫూర్తి నాభారతీ
వరవంశోత్తమసూతి చింతిలఁగ నవ్వారాంగనామాతదు
ర్భరపాండిత్యముఁ జూచి దీనదశకున్ లాఁబోలు నీయయ్య జే
పరమేశా యనిపింపఁగా వలదె విప్రస్వామి నంచున్ మదిన్. 125

వ. చిరంతనస్నేహ మొక్కింత తలఁచి యాజగజంత యిట్లనియె. 126

క. ఒకపండువ పబ్బంబున, నొకయూరట మైనవేళ నొక్కొకతఱి వే
డుకతనము గాక యిటువలె, సకలము వర్జించి నడువఁ జనునా యోయీ. 127

సీ. కడుఁ జిన్నప్రాయ మప్పుడ తాళిఁ గట్టిన కులమునిల్లా లెంత కుందవలయుఁ
బుట్టిని ల్లని పెట్టుపోఁత లాసించిన యక్కసెల్లం డ్రెంత యడలవలయుఁ
దనయుండు మాకు ముప్పున కందు నని యున్న తల్లిదండ్రు లెంత చింతిలఁగవలయు
నందఱిండ్లకు నాసనై యుండు నితఁ డని నిక్కుబందుగు లెంత పొక్కవలయు

గీ. చల్లఁగాఁ జేతికాఁ సెల్ల దుల్లి లొల్లె, కాఁద వై యిఁక నైన నీకాఁపురంబు
బ్రదుకుపని విచారింప కీపనికిఁ జొరఁగఁ, బడినవానికి నెక్కుడి భారబుద్ధి. 128

సీ. గుఱి తప్పిపోవు ముందఱివిచారము లేదు సావడి కుడుగు మచ్చరము పుట్టు
నగరివారు హసింతు రగడౌను చిన్నపెద్దలకుఁ జుల్కన తలితండ్రు లోర్వ
రింటికి నేగి యా నెవరు మెచ్చరు లేని గర్వంబుదొట్టుఁ జేకాసు డుల్లు
నొడ లొడఁగాఁ జొచ్చు నొదువులపాలగు సందులుఁ దూఱు విశ్వాసమెడలుఁ

గీ. చిన్నపనిగాదు లంజరిక్క మన్న వినుము, ప్రజలు మీ రొక్క రైన మాపయికి వచ్చుఁ
బడఁచెదవు నీవు మాబిడ్డ పసరుమొగ్గ, మ్రొక్కెదము రాకు నీ విదిమొదలు చేసి.

క. అనరాదుగాక నీ వొక, మనుజుఁడవా దుర్విదగ్ధమార్గమె మార్గం
బని విప్రమార్గ ముద్యా, పన సేతురె నిన్నువంటిబ్రాహ్మణకులజుల్. 130

గీ. జపతపంబులు గావు శాస్త్రములు గావు, వేదములు గావు సత్క్రియావిధులు గావు
వైదికపుబాప లేద భూవరకుమార, యోగ్యసౌభాగ్య లగువారయువతు లేద. 131

క. పాప మని నిన్ను నీతిక, ళాపండితవాక్యసరణి లాలించితిఁ గా
కోపిన్నవాఁడ విటుడు, వ్యాపార మడంప లంజవారికిఁ బనియే. 132

గీ. అనుచు నయభాషణము లాడి యాపడఁతి, మంచిమాటల నరుగఁ డీమార్గుఁబోతు
కఠినతరవాక్యములచేతఁ గాని చక్క, గాదు లాటిపిటశూల రోఁకండ్లఁగాని. 133

వ. అని విచారించి యిట్లనియె. 134

క. మాకేమి నీవు పోయిన, పోకలఁ బోకుండఁ జేయఁ బొందువలనె నా
తేక చనుదేఱ రూకలు, శోకలు నిష్ఫలము లైన గొడవలు తగునే. 135

గీ. చదువుకొన్నాఁడ పటుమీఁద సరసముద్ర, కొంత యామీఁద భూసురకులవరుండ
వయ్యయో నీవెఱుంగవే యర్థమీక, యూరకే పిల్చునే లంజవారిపడుచు. 136

క. ఇచ్చకపుమాట లాడుచు, వచ్చెదు మూణ్ణాళ్ళనుండి వదలవు నేడున్
బచ్చపయికంబు గుఱ్ఱము, వచ్చినదాఁకనె యటన్న సామెత వినవే. 137

గీ. మాఁట లిఁకవేయుఁ నేటికి నేఁటిరాత్రి, చీర వుత్తెంచె నుడిగాలవారిచేత
నూరియేలికరాజుకుమారుఁ డల్ల, పెద్దచౌకట్లపోవులపిల్లవాఁడు. 138

వ. అని యిత్తెఱంగునఁ గన రెత్తి విటులపాలిటిమిత్తి మర్మంబు లెత్తి పలుకుచు నత్తఱిం
దత్తరంబున గృపాయత్తచిత్త యై తత్తరిలుబిత్తరికూఁతుం గని బత్తిపడక యోసీ
మొగమోటకత్తెవె పట్టిజిత్తులు సేయురిత్తముడికాండ్ర హుజుత్తనిపించక విత్తహాని
చేసితి వని బెత్తంబు తీసికొని మొత్తఁ బోయిన. 139

క. ఈపాటి కదల కున్నక్, గోపంబున నన్నుఁ గూడఁ గొట్టును దీనిక్
దూపాడువంగలనే 'యా, శా పరమం దుఃఖ' మనుచుఁ జయ్యన నరిగెన్. 140

క. అనిన విని వదనకమలం, బున లేనగ వంకురింప భూనాయకుఁ డో
మునినాథ విప్రుఁ డెచటికిఁ, జనియెం దుద నేమిసేసె సకలముఁ జెపుమా. 141

ఆశ్వాసాంతము.

మ. బహుళాపుత్రనిశాకళత్ర మునిశంపావిగ్రహాభోగసం
గ్రహవాంఛా గురుకామినీరతికళా ప్రారభ్యమాణాఘదు

ర్వహతానిర్మదనార్థదుస్సహతపఃప్రాబల్యసాఫల్యకృ
న్మహనీయైందవసత్కళాభరణరమ్యస్కంధసోమేశ్వరా. 142

చ. హతసుమబాణ బాణదనుజావసథాంగణవాస వాసవా
ర్చితపదపద్మ పద్మభవశీర్షవిఘాతనిదాన దానవ
క్షతికృతిదక్షదక్షమఖసంహృతికర్మధురీణ రేణుదు
ష్కృతపరితాప తాపస సమృద్ధికళాలసమానమానసా. 143

ఉత్సాహవృత్తము. దందశూకభూష దోహదాహకా జగత్త్రయా
కంపసంశ్రితాచలేంద్ర కందరా పరాక్రమా
స్పందితాగసంస్తుతత్సుపర్వపర్వతాగ్నిది
క్కుందుకారిపట్టణప్రకాండమండ నోదయా. 144

గద్య. ఇది శ్రీకాళీవరప్రసాదలబ్ధవర్ణవర్ణనీయకవిత్వధౌరేయ పెదలింగనార్యగర్భార్ణవా
త్రేయ గురువరాచార్యపదారవిందమిళిందాయమానసకలవిద్వజ్జనవిధేయ రుద్రయ
నామధేయప్రణీతంబైననిరంకుశోపాఖ్యానంబను మహాప్రబంధమునందు ద్వితీయా
శ్వాసము.

శ్రీ ర స్తు.

నిరంకుశోపాఖ్యానము.

తృతీయాశ్వాసము.

శ్రీతపస్విభవసాయక
పీతనయాపేతపతువినిహతిపురరు
ద్ద్యాతివిధాయక కటకీ
భూతభుజంగేశ కందపురసోమేశా. 1

గీ. ఆవధరింపుము తత్త్వవిద్యావివేక, దళితకామాదిరిపువర్గకలహుఁ డైన
పులహుఁ డిట్లని పలికె నాభూవరేణ్యా, శేఖరునితోడ వాక్యవైచిత్రి మెఱయ. 2

ఉ. వింటివె ధారుణీరమణ విప్రకుమారకుఁ డప్రబుద్ధి నా
కంటకురాలు పల్కినవికారపుమాటల దుఃఖితాత్ముఁ డై
యింటికిసైతముం జనక యీశ్వరసంఘటనంబె తోడుగా
వెంట సహాయసంపదలు వేఁడక పోయె నరణ్యభూమికిన్. 3

క. పోవుచు నెదుట ధరిత్రీ, దేవతనూజుండు గాంచె దిగ్దంతిజిగీ
షావిశ్రుతమత్తేభఘు, టావార్యవిహారగహన మగుగహనంబున్. 4

సీ. కఠినకాకోలూకికావిలోకనసాధ్వసాకీర్ణకోకిలాకోకిలంబు
కాద్రవేయమయూరికాసముత్కటకంఠఘోషార్తమూషికామూషకంబు
కరటికంఠీరవికాకర్కశస్వరవ్యాకులసూకరీసూకరంబు
కరివైరిభేరుండికాకఠోరాక్రందకాతరకాసరీకాసరంబు

గీ. కురువకాశోకవకుళతక్కోలకేత, కీకురంటకకుటజకంకేళికతక
శాకతిందుకకింశుకక్రముకతిలక, కాంచనకదంబకలిత మక్కాననంబు. 5

వ. నిరంకుశతరంబుగాఁ జోరంబడిపోవునెడ దురాలోకనిరాలోకశాకపైకకాకాతిరేక
రేఖాకిమ్మీరితాకారప్రాకారంబునునిజభుజాదండకోదండపాండిత్యనపత్రాకృతనిష్పత్రా
కృతపోత్రీపలలపచనపర్యుత్సుకపుళిందసందోహదందహ్యమాననానామహిషపురీష
కరీషోల్లసితభసితస్తోమగృహాకుట్టిమంబును బ్రకటపటవిటపిఝాటపటలవేల్లితఝిల్లి

కాఝుంకారప్రతిధ్వానసంధానచంగరంగమంటపంబునుపశీర్షద్వారదారుతురంగకళే
బరచరద్గృహగోధికాగృహమేధికల్పితానల్ప సౌభాగ్యసూచకశకునాతిథ్యనిరంతరా
ళంబును నమందానందచలదుందురుచుచుందరీబృందసందీపితార్భటీనిర్భరగర్భగృహం
బునునగునొక్కపాడుగుడి గాంచి సముచితయానంబున గొబ్బునఁ జేరంబోయి గుబ్బ
తిలుగబ్బిలపుఱెట్టగబ్బు దను నుబ్బనీక తదనంతరంబునం గూర్చుండి పథశ్రమస
మాపనావసరంబున. 6

క. జననాథధారుణీశ్వర, తనయుఁడు తనయెదుట విమలతరకాంతులకుఁ
గనియగులింగముఁ గని యిట్లని పలికెఁ దైవఘటన కనుకూలముగన్. 7

మ. జగదాశ్చర్యకరప్రభావ మగునీసర్వజ్ఞవిఖ్యాతి యే
నుఁగు దిన్నట్టివెలంగకాయగతి నొందుఁ లోన లోస్సై బయల్
సొగసై యుండెడిదో విశుద్ధతరమో చూడంగ నాతోడుత్రఁ
సొగటాలాడెద వే నవేందుకుసుమస్తోత్రవ్యజూటాంతికా. ౮

సీ. గిరిసార్వభౌముకూఁతురుసన్నిధానంబు నందు మేలము లాడునట్లు గాదు
కైలాసశృంగశృంగారచందనవాటి నల్లన నడయాడునట్లు గాదు
వెలిగిబ్బ నాకాశవీథిఁ బోడెంబుగా నవలీల నెక్కుడునట్లు గాదు
తొలివేలుపులమూఁకఁ దురములో గోరింపు లాడి తాండవమాడునట్లు గాదు
గీ. మానితద్యూతవిద్యోతమానకీర్తి, మన్నరాగ్రణి నైనట్టినన్నుఁ గూడి
జూదమాడుట సింధురాసురవిజేత, యారవెక్కసితన మన్న నంటెఁగాని. 9

లయగ్రాహి.—
ఓచరమభాగ్యభృతఖేచరదురోదరకళాచతురశేఖరుఁడ వై చిరతరేచ్ఛఁ
బ్రాచిఁగలప్రోడల నవాచిఁ గలజాణలఁ బ్రతీచిఁగలతజ్ఞుల నుదీచిఁ గలప్రజ్ఞా
సూచకుల నన్వహముఁ జూచితిఁగరాబ్జమునఁబాచికలుముట్టిచనఁజూచినమహాత్ముఁ
నీచరణ మాన వలయాచలపరీతనిఖిలాచల మెఱుంగ మిముఁ జూచుకొను టెంకన్.

గీ. వట్టిమాటలు గా వెంతవారి నైన, గెలుచునర్తకి నాపాలఁ గల దటంచు
నవనిసురతనూభవుఁడు చేలాంచలమున, ముడియ గట్టినసొగటాలు విడిచి పలికె.

సీ. వేళంబుగా నభోవీథి దువాళించుగిబ్బతేజీకినా కృత్తివాస
రింగులువారఁ దీర్చినవేయిచుంగుల తలపాగకా దేవతావరేణ్యా
బిరుదురాకాసులఁ బరిమార్చుమువ్వంక పట్టెసకా మనోభవవిరామ
వలకారిచిన్నివెన్నెలకాయుపసిపూప జాబిల్లికా శైలజామనోజ్ఞ
గీ. పసిమిపసిదిండివలువకా ఫాలనేత్ర, వెండి నిండారుకొండకా విశ్వభర్త
లోకసామ్రాజ్యమహిమకా లోకవంద్య, యొప్పు పన్నిద మిందులో నొకటి కైన.

క. ఏలా పలపనిపడి నీ, చేలాయంచవాహనములు చేకొన మాకున్
వాలాయము గావించెద, ఫాలంబక లంజలంజ పన్నిదమునకున్. 13

వ. అని పలికి యమ్మహాదేవునివలనఁ బ్రతివచనంబు గానక యిట్లనియె. 14

క. పూనిన నోటమి తప్పదు, దీనికి మా టిడక యున్నదియె నయ మనుచున్
మానము దాల్చిన గుట్టునఁ, బోనీఁడు నిరంకుశుండు భుజగవిభూషా. 15

క. తగ దింతటి సర్వజ్ఞత, దిగనాడుము లేక నన్ను దీకొను దీనన్
"జగబిరుదు ముండమోట్టయుఁ", దగవే నీ వెఱుఁగవే సుధాకిరణధరా. 16

గీ. ఎన్నివిధముల మా టాడకున్నయట్టి, గట్టిపూనికి నీయందుఁ గలిగె నేని
దానికొకయుక్తి మునుమున్నె తలఁచినాఁడ, మిసుగవచ్చునెవిటశిఖాకుసుమ మెదుట.

క. నీయెత్తు నేనె యాడెద, నీయెదలం బొంకులేక నీవిద్యకుఁ బ్రా
లేయాద్రిసుతాజీవిత, నాయక నెత్తంబు కారణం బెఱుఁగుదువా. 18

క. అని పాళి శైలకన్యా, స్తనపాళీనామకేలితామరసరసా
యనలోలుపాళియెదుటం, బొనరించె విరించివంశభూషణ మధిపా. 19

మ. ధృతి పెం పొందఁగ సారెసారె పయిసారెం జూచుచు న్సారె వా
వుతటిం బోవుచు జోడుగట్టుతటి రివ్వ ల్మీఱ జోడించుచున్
జత బారా పది దచ్చి యిత్తిగ దుగా చౌపంచ తీపంచ బొం
కితినానర్తకి యంచు నాడె నుభయాంగీకార మేపారఁగన్. 20

క. ఈరీతి నక్షవిద్యా, పారీణత మెఱయ నుభయపక్షజయాపే
క్షారూఢచిత్తుఁ డై ధీ, గౌరవ మెసఁగంగ నాడఁగా దైవగతిన్. 21

క. తనయాట గెలువ లక్ష్మీ, తనయాటవిదహానుఁ జూచి ధరణీసురుఁ డి
ట్లను మానవతీరత్నము, ననుమానములేక యొసఁగుమా నిపుణతమా. 22

క. మును లంజలంజ పన్నిద, మని యాడితిఁ గాని యిట్టి దట్టిది యని యా
డినవాఁడఁ గాను గద నా, మనసు సుమీ వారయువతి మన్మథమథనా. 23

సీ. అలకాధిపతిసూనుఁ డమరవేశ్యలలోన మే లెంచి పొందు నేలోలనయనఁ
బ్రధనరంగములోనఁ బ్రాణంబు లుంకువ గా నిచ్చి పోదు రేకలికిలోడఁ
గ్రతుతంత్రముల దేవగణముల సంతోషపఱచి కాంక్షింతు రేపద్మనయనఁ
గఠినంపుతపములు గట్టిపెట్టి మునీంద్రకోటి యాసింతు రేకువలయాక్షిఁ
గీ. త్రిభువనాశ్చర్యసౌందర్యరేఖచంచ, లాలతాంగుల కేయింతి మేలుబంతి
యాదురాపపరీరంభ యంకయుగ్మ, రామణీయకజితరంభ రంభఁ దెమ్ము. 24

క. విన్నావా వినవా నీతిస, మున్నతు లడిగించుకొనఁగ నొప్పనివి ధరన్
బన్నిదమును మఱియేదో, యన్నారుచుమీ మదావళాసురభేదీ. 25

తరల. తగునె పన్నిద మీక యీగతిఁ దప్పుమానము దాల్పఁగాఁ
దగవు నీకును నాకుఁ బెద్దలదండఁ బెట్టెదఁ జండి సై
గగనకేశ యటంచుఁ జందురుకావి నేలు గళంబునన్
బొగడదండ యొనర్చి వావిటభూసురాగ్రణి దిట్ట యై. 26

గీ. తాము గనిపించ కుండి గంధర్వయక్ష, భుజగకిన్నరముఖ్యులు పొగడ దండఁ
బొగడదండయుఃబోలె నప్పగడదండ, కాలకంధరు మెడ కలంకార మయ్యె. 27

వ. ఇవ్విధంబున నవ్విప్రకుమారుండు బుష్పకోదండజయవిరాజితుం బరాజితుం జేసి యి
ట్లనియె. 28

సీ. తగ వంటిమా నీకుఁ దగ వెక్కుడిది భక్తిపారీణుసిల్లాలిఁ బట్టినావు
తెగు వంటిమా నీకుఁ దెగు వెక్కుడిది వెండికొండ యుండఁగ భిక్ష గోరినావు
గుఱు తంటిమా నీకు గుఱు తెక్కుడిది భక్తి నంబికిఁ గుంటెన నడచినావు
బిరు దంటిమా నీకు బిరు దెక్కుడిది పాండునృపకుమారునకుఁ గ్రిందుపడినావు
గీ. దొరతనం బంటిమా నీకు దొరతనంబు, గలదె బాణునివాకిలిఁ గాచినావు
నిన్ను సర్వజ్ఞుఁ డని కొల్చునిర్జరాళి, నెన్ను టంతియ కాక నీ వేమి సేతు. 29

గీ. నీమహాధన్యవృత్తికి నీకు నార్య, భాగ్యసంపన్న గుణధుర్య భార్య యొక్క
చట్టుకూఁతురు గలుగ నీజాము వేగెఁ, గాని లేకున్న మఱి చెప్పఁగలదె నిన్ను. 30

క. నీగూబజంకెలకు ను, ద్వేగపడం గుసుమశరుఁడె విటసింహుఁడు వే
వేగఁ గమలాక్షిఁ దెచ్చెద, వో గరువతనంబు వాసి పో నెంచెదవో. 31

క. బరిదప్పి తప్పుచేఁతలఁ, బొరలక యిపు డోడినట్టిపొలఁతుకఁ దే నీ
యఱచేతఁ బండ్లు వచ్చెనఁ, గఱతువుగా కిఁకఁ గార్ముకప్రతిపక్షా. 32

చ. అని యనిమేషభూరుహసుమాసమదామలలామవాసనా
ఖని యగుపార్వతీధవునికంఠమునం దగిలించినట్టికాం
చనమణిరుచ్యమాననిజశాటిచెఱంగులు గూడఁ బట్టి నీ
పని యన నెంత వేగిరమ పన్నిద మిష్ట ని తీయ నయ్యెదన్. 33

ఉ. సత్యవచోవిశేషపరిపక్వుఁడు గావున నోడియుండియో
యత్యధికుండు దేవుఁ డని యంజనిదౌష్ట్యము చూచి మెచ్చియో
భృత్యుఁడు వీఁడు మాధ్యమునఁ బేశలుఁ డంచు ననుగ్రహించియో
మృత్యుపదాపహంత యురరీకృతభూసురధూర్తమార్గుఁడై. 34

సీ. నిబ్బరంబున వచ్చి నిలిచినయీఁకున వెలిగిబ్బ యిరుగెలంకులకు దాఁట
గమనవేగంబున భ్రమసి కేయూరంపుదందశూకములు వక్త్రములు తెఱువ

సెగసి చివ్వనఁ గ్రొత్తగగనవాహినిఁ బ్రేంక మున జటాజూటంబు వెనుక కొరఁగ
జాఱి హస్తసరోజసన్నిరుద్ధాంతమై బెళబెళఁ బసిఁడిచేలుస మెఱయఁ
గీ. బతనభయసహాలింగకపర్వతేంద్ర, కన్యకాబాహువల్లరీగాఢవేష్ట
నప్రతీసితాంత్రకల్పనగము వేగ, సంభ్రమత వచ్చి హరుఁడు సాక్షాత్కరించె.
సీ. ఎంతదూరము పోవ నీశ్వరుం డని గౌరి విహగేంద్రుఁ బోడెంబు వెడల విడువ
నచ్యుతుం డెచటికో యరుగుచున్నాఁ డని బమ్మ టెక్కలతేజిఁ బరువుదోల
నజు డంత వెడలిపోయెఁ జుమియంచు సురేంద్రుఁ డైరావతంబుఁ గాలాడిపఱవ
నింద్రుఁ డూరక పోవ నెచటికో యని వహ్ని పొట్టేటివారువంబును గదల్ప
గీ. వాఁడె శుచి యంచు యమనైరృత్యవరుణులాత్మ, వాహనంబులు జోడింప వారిఁ గూడఁ
బవనపౌలస్త్యపశుపతుల్జవనరూఢిఁ, బరఁగుతమసాహిణముల నిబ్బరము చూప. 36
వ. చేర వచ్చి రప్పుడు. 37
క. గజగజ వడఁకుచు భూసురుఁ, డజగబ్ధరుఁ జూచి సాధ్వసావేశమున
న్నిజనంబు మఱచి యుండిన, రజనీకరమౌళి సాదరముగాఁ బలికెన్. 38
ఉ. ఓడకు మోయి భూసురకులోత్తమ నెత్తమునందు నీకు నే
నోడితి నీవు గెల్చితి సమున్నతి నన్నతిరోషవృత్తి నీ
వాడినయంతవట్టు సహజార్థమ యర్థమహాభిలాషి వై
యోడినవన్నిదం బిడక యుండినఁ జండినకాఁ దలంపరే. 39
క. అరిపురము లభ్రచరములు; గిరికార్ముకకలనఁ గలన గెలిచిననన్నున్
ధర నాటపాట గెలిచిన, నిరుపమసాహసికమణివి నీకుం జనుపే. 40
క. అని భయము దీర్పఁ దీర్పమ, దనహంతకు నంతకుం బదంబునఁ బ్రహరిం
చినయధ్వరోపరంతకు, మునుకొని దండప్రణామములు చేసి తగన్. 41
గీ. పూలనేసినవాని నిర్మూలపఱచి, జాలనేసినవాని హేరాళమైన
లీలఁ గరుణించితివి దయాశీల నీకుఁ, జాల నపరాధి నంచు నాకేల వెఱవ. 42
ఉ. ఓపరమాత్మ సన్నుతగుణోన్నత యున్నతలంపు లేల ల
క్ష్మీపతిసేవ్యమాన మగుమీజగదద్భుతమూర్తిఁ గంటి నా
పాపము లోప మయ్యెఁ గడుఁ బాత్రచరిత్రుఁడ నైతి నింక నీ
శ్రీపదపంకజాతములు చేరువవే కృప వేగ నావుమున్. 43
శా. ఓహో నిల్వు పయోరుహాసనకులోత్తంసంబ సత్యాహత
వ్యాహారంబులు పల్క సాగితివి బా గాయెం జుమీ నీ వరా
రోహారత్నము నీవు గైకొనక కోర్కుల్మీఱఁగా ముక్తికాం
తాహేరాళసుఖంబు గోరెదవు జూదం బాడితే నీనికిన్. 44

ఉ. ఆడితి మున్ను బొంకనని యక్షవిచక్షణవృత్తి నేల బొం
కాడెద వాడకాడకు నలాసనవంశపయోధిచంద్ర నే
నోడినయంతె కాక మఱి యున్నపదార్థము లేయ నేర్తునో
పాడియె నీకు వేఁడ కరిపన్నిదగాండ్రు హసింప నిట్లెడన్. 45

వ. అని యనేకప్రకారంబుల నాతనితో మేల మాడి యి ట్లనియె. 46

ఉ. భూసురవంశపావన యపూర్వతరంబునుగాదు ముక్తికాం
తాసుఖ మేల కోరెదవు దానికి సందియ మింక మానుమా
దాసుఁడ వీవు నాదివిజతామరసాక్షి గ్రహించి మానసో
ల్లాసము నొంది మమ్ములఁ దలంచుచు నుండఁగఁ గొన్నినాళ్ళకున్. 47

క. అని పలికిన విని భూసుర, తనయుఁడు సాష్టాంగ మెరఁగి తగ ని ట్లనియె
న్నినుఁ గనినయంత ముక్తికి, ననుమానమె తెలియఁ జాల నైతిం జడతన్. 48

మ. అపరాధంబులు పెక్కు చేసితి మహాహంకారకామక్రియా
విపులాంభోనిధిఁ గ్రుంకువెట్టి జడతావేశంబున న్నిమ్ము ది
వ్యపథోద్వృత్తినిఁ గొల్వ నైతిని మనోవాక్కాయకర్మంబులం
జపలాత్ము న్ననుఁ బ్రోవ మీదయయ కా సాక్షాత్కటాక్షేక్షణన్. 49

మ. నిలుపం జాలను నీశివాఖ్య మదిలో నిక్కంబుగా నీకథల్
బలుకం జాలను వాక్కులన్ వెలయ నీపాదాబ్జసంసేవనల్
గెలువం జాలను దేహకర్మములు దుష్కృత్యాత్ముఁడన్ నామన
శ్చలనంబు ల్దొలఁగించి ప్రోవవె శివా సద్భక్తరక్షాచణా. 50

ఉ. దేవ మహానుభావ జగతీధరకార్ముక దుర్భవాపహా
మావరరోప భక్తజనమానససారసలోకబాంధవా
గోవరవాహ దుర్వినయకుంఠితకాననదావపావకా
ప్రోవఁగదయ్య మృత్యుహర మూర్ఖుని నన్నొకకాశ్యపీసురున్. 51

సీ. ప్రణవనృత్యభిరామ రామాసహితవామ వామాహిరాడ్దామ సామకామ
రజనీచరకిరీట రసజాసనకరోట గగనగంగాజూట నిగమఘోట
యచరచరాధార యచలాధరాగార నీరధితూణీర నిగమసార
దురితాభ్రవాతూల కరధృతాసమశూల నాగాజినదుకూల నయవిశాల

గీ. దళితభవసైన్య యాదిమధ్యాంతశూన్య, హితజనశరణ్య సర్వలోకైకమాన్య
నిరుపమాగణ్య విస్ఫుటానేకపుణ్య, సత్కృపానన్య దీనరక్షావదాన్య. 52

క. జయజయ శర్వ సదాశివ, జయజయ రతిరాజవిజయ జయజయ మృత్యుం
జయ జయ మాం జయపాలా, జయశీలా సకలభక్తజనతాలోలా. 53

వ. అని యనేకప్రకారంబుల నుతించుచుఁ గరతలకమలాంజలీబంధప్రసిద్ధసిద్ధాంతానంద దేదీప్యమానమానసుండై యున్న యవ్విప్రకుమారుఁ బల్మాఱు గారవించి దదాహ్లాదంబగునట్లుగా నభయం బొసంగి పదంపడి యమరలోకసాంద్రతరంగిణీంద్రచంద్రుం డగునింద్రుం డిస్తంద్రత నాలోకించి విరించిప్రముఖాంచితపదపంకజుం డగుశంకరుం డి ట్లనియె. 54

క. వినుము సురేశ్వర భూసుర, తనయున కిపు డేను మెచ్చి తగ నిచ్చితి రం
భను దానికి నెల విమ్మా, వనజాసనకులవరేణ్యావర్ధను నెనయన్. 55

గీ. అనిన విని పాకశాసనుఁ డామహేశుఁ, జేరి దండప్రణామము ల్సేసి పిదప
నూరుజితరంభ కఠినవక్షోజకుంభ, హసితకరికుంభ యగురంభ కనియెఁ గాంచి. 56

క. ఓనాతి యీమహీసుర, సూనునకు నభీష్టకామసురతక్రీడా
నూనసుఖ మొసఁగి రమ్మన, నానలినాక్షియును మంచి దని మ్రొక్కి తగన్. 57

వ. అట నుండె. మహేశ్వరుండును నిఖిలామరసమేతంబుగా నంతర్ధానంబు సేసె నమ్మహీసురసూనుండును నాదివిషన్నారీరత్నంబు నవలోకించి చేరం జనుదెంచి విస్ఫుటప్రౌఢాలింగనం బొనరించి పునఃకృతపరీరంభణంబు స్వాలయ వెలయుచుండి రయ్యిరువురు. 58

సీ. చందనమాలూరమందారకేయూర తిందుకాశోకమాకందకుంద
కేతకీవకుళకంకేళికానవనీపతాలహింతాలజాతీలవంగ
ఘనసారకదళికాక్రముకామలకనింబ జంబీరబదరీరసాలసాల
ప్రముఖపుష్పితలసత్ఫలితపల్లవిత విస్తారభూమీరుహతతుల వెలయు

గీ. నట్టిశతాకాననమునందు నవ్యకీర, రవము లుప్పొంగ నిందిందిరములు మెలఁగఁ
గోకిలలు గూయ మృగములమూఁక డాయ, మరుఁడు సుమశరమున నిరువురను నేయ.

క. ఉపవనమునఁ బోలె విహా, రపరవశు లగుచును దిరిగి రయమతి నతిర
త్యుపరతి సమరతి మతి మతి, నిపుణతఁ బెనఁగొనిరి చెలఁగు నేర్పులకొలఁదిన్. 60

వ. ఇట్లగణ్యపుణ్యలావణ్యాతరకరకంకణఝుణఝుణత్కారనినాదంబు లెసఁగం గౌఁగిలించుచు నిబ్బరిక నుబ్బి గొబ్బున గుబ్బచెల్లుగబ్బిగుబ్బలనురంబునం బొరయ నురుముచుఁ గంధరాపరీరంభణంబుల మొగంబు మొగంబునం జేర్చుచుఁ దిరస్కృతకిసలయబింబాధరసరసమృదులసన్మాధురీధురీణామృతంబులోలుక మదనకదనదాహంబుదీర్చుచుఁ దదధరసుధారసంబు గ్రోలుచు రదనక్షతంబులు గావించుచు నంతకంతకు నెక్కుడై నిశితాంతదురంతలతాంతమార్గణగణాగణితాగ్నికీల లుద్ధతి వొలయింప హుమ్మని బిట్టొదవుతమకమ్మునఁ గ్రమ్ముకొను బిగిచన్నిట్టల దట్టంబున దిట్టంబుగ బెట్టైనయఁ బిక్కటిలుమణిఖచితమహారజతకంచుకం బవియ నుట్టిపడునిట్టూర్పు లుల్లసిల్ల బయసి

పారావారాంతరాచలన్మండలంబు తెఱంగు గెఱింగించుచుఁ బ్రసన్నుఁ డగుచుఁ గుచ
కుంభలనఖక్షతార్ధచంద్రోదయంబు లుప్పొంగ మందస్మితచంద్రికలు వెలుంగ స్వేద
కణతారకామండలంబు వెలయ నేత్రకువలయంబులు ప్రకాశింపఁ దివ్యరాత్రిశయ్యం
బన్వళించి యించుక నిదురించి మేలుకాంచి హస్తాంబుజోదయకిసలయంబులఁ గలితా
లకాంధకారంబులు దొలంగ న్సవరింప నసతోషణంబుల ముఖకమలంబులు వికసింపఁ
గంచుకోత్తరీయోపయరాగంబులు చక్కఁగాఁగఁ గుచకోకంబులుండాఁగ స్వేదకణనఖ
క్షతతారకాబ్జంబులు గ్రుంక మానసానందామృతాసననిషేచనానంతరనిటలతట
పూర్వదిగ్ధృతకుంకుమవర్తులతిలకాబ్జబాంధవోదయానంతరంబున. 61

క. ఆసుదతి ముదమెలర్ప మహీసురసుతుఁ గౌగిలించి హితమతిఁ బల్కెన్
ఏసతి పుణ్యవతియొ నీతో సురతముఁ నిరతమెనయుఁ దొంటిఫలమునన్. 62

క. ఈతీరున సురతసయుల, రేతను పనియంగ నెఱుఁగఁ జెప్పెడి జేమీ
రాతిరి పగలై పగలే, రాతిరియై వెలయుచుండె రతిపరవశతన్. 63

క. మనసిజకేళికి భూసుర, తనయా నీసాటి రారు దలఁపఁగనేలా
యనరాదు గాని దాసులు, వినుమా నలకూబరాదివిజయవిశాలుల్. 64

క. అని దివిజకాంత భూసుర, తనయునిఁ గీర్తించుచుండెఁ దా మోహితయై
విను సుగుణ పీవు గావున, ననుఁబొగడితి వనుచు ననియె నాభూసురుఁడున్. 65

క. అపు డాద్విజుఁడును దివిష, చ్చపలాయతనయనఁ గూడి చనుదేఱఁగ నా
విపులారణ్యముచెంగట, సుపమాశూన్యమగుపురము నొక్కఁడు గాంచెన్. 66

వ. గాంచి తత్పట్టణంబు చేరం జనుదెంచి. 67

క. అచ్చట సుఖులై వారు వియచ్చరరాడ్భోగ మెనయ నతులప్రౌఢిన్
బచ్చవిలుకానికేళుల, నిచ్చమెయిం జరుపుచుండి రిరువురు వెలయన్. 68

ఆశ్వాసాంతము.

చ. ఘనఘన నవ్యనవ్య సితకంధరకంధర దానదాన వే
ధనధన తప్తతప్తకృతతారకతారకధామధామ వా
రణరణరంగరంగదరిరాజితరాజిత దారుదారు కా
వనవన ధీనధీనవృషవాహనవాహన సోమశేఖరా. 69

మాలిని. గగనపురజిగీషాకాలకూటాన్నతోషా
నిగమచరసువేషా నేకపుణ్యప్రభాషా

యగణితఫణిభూషా హార్యచాపామనీషా
విగతసకలదోషా విస్ఫుటానన్యపోషా. 70

క. మోహజ్వరభైషజ్యస, మీహితకైలాసరాజ్య మేదురతేజా
జేహీయమానదానవ, బాహాధాష్ణిజ్యాత్రిదివపాలకపూజ్యా. 71

గద్య. ఇది శ్రీమత్కాళీవరప్రసాదలబ్ధ లబ్ధవర్ణ వర్ణనీయకవిత్వతత్వధౌరేయ పెదలింగనార్య గర్భార్ణవపూర్ణిమాత్రేయ గురుపరాచార్యపదారవిందమిళిందాయమానమానస సకలవిద్వజ్జనవిధేయ రుద్రయనామధేయప్రణీతం బైననిరంకుశోపాఖ్యానం బను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ ర స్తు

నిరంకుశోపాఖ్యానము

చతుర్థాశ్వాసము.

రమణీరమణీయప
రీరంభస్నేహవిస్ఫురితసాయక ని
ర్ధారితసుమనస్సాయక
ఘోరికృపావేశ కందపురసోమేశా. 1

గీ. అవధరింపుము తత్త్వవిద్యావివేక, దళితకామాదిరిపువర్గ కలహుఁ డైన
పులహుఁ డిట్లని పల్కె నాభూవరేణ్య, శేఖరునితోడ వాక్యవై చిత్రి మెఱయ. 2

క. ఆరీతి నతఁడు దివిష, న్నారీతిలకంబుతోడ ననువుగ సురతా
పారవ్యాపారశ్రీ, పారగభావమున భ్రాంతిపడి వర్తిలుచున్. 3

వ. ఒక్కనాఁడు తనతోడఁ గ్రీడింపఁ ద్రిదివంబుననుండి వచ్చినయయ్యచ్చరలేమయుం
దానును విలాసార్థంబుగఁ బురంబు వెడలి. 4

సీ. సరసీరుహానవీనతరసీధురసపానభసలసుందరగానభాసమాన
మసమానసహకారలసమానఫలవారససమాదరశుమారసమదకీర
మవనాదరణదారవనాలసవిహారభవనాగవిస్ఫారభవ్యహార
మవమానలవదూరపవమానసంచార భవమాంద్యవిస్తారఫణివిహార

గీ. మంచితవిహంగమమురాజహంసచంచు, దళితఫలసారజలపూరమిళితఫలిత
కలితఘనశాలినవశాలిఖండమండ, లావరణదీవ్యమానముద్యాన మొకటి. 5

గీ. చూచి యచ్చోటిమహిమకుఁ జోద్యపడుచు,మ మ్మరంబుగ బూఁదేనెముసురుగురియ
నచ్ఛతరగుచ్ఛములమీఁద నళులు గ్రమ్మ, దెప్పరం బగులేఁదీఁగె చప్పరమున. 6

సీ. వదనచత్వరవిసృత్వరరసజ్ఞారవో న్నిద్రతాదికూక లముద్రజంబుఁ
గనకకకణఘుణత్కారసముత్పాతపంచాంగుళప్రియంభావుకంబు
మధురాధరోష్ఠసమంతాన్నిపీడసార్థత్వానుకంపామితంపచంబు
నజ్ఞాతపూర్వరత్యాన్నత్యవరువక్రమణయాచ్ఞావచోభ్రాంలిహంబుఁ

గీ. గాఁగసురతంబు సల్పి యక్కమలముఖియు, నామహీసురతనయుండు సంతఁ జాల
నలసి వలయితదివ్యాంబరావృతాంగు, లగుచుఁ దమచేఁతలకుఁ దామె నగుచునుండి.

ఉ. జారినకుంతలంబులు పొసంగఁగ దువ్వుచుఁ జల్వపయ్యెదన్
దోరపుఘర్మబిందువులుఁ దూలఁగ వీవుచు వీడియంబుక
ర్పూరపువాసన ద్రిశలఁ బొల్పడ నించి మనోభవాహవో
దారకళావిశారదుఁడ వౌదువురా యని తన్ను మెచ్చుచోన్. 8

వ. యదృచ్ఛగా నభోమార్గంబునం జనునారదుం గాంచి యాచిగురుఁబోఁడి కతం
డి ట్లనియె. 9

సీ. కారుణ్యరసపూర్తికమనీయతనుయష్టి చిగిరించె నా జటాశ్రీదలిర్ప
నమృతఘనీభావ మనఁగ నొప్పువిభూతిధవళితాంగమరీచి దివిఁ జెలంగ
హస్తాంబుజంబుపై నాఁడుషట్పదపరంపర నాఁగ రుద్రాక్షమాలదనర
సముదంచితానందజలధి ఘూర్ణిలుమాడ్కి మారుతాహతిచేతమహతి మ్రోయ
గీ. ప్రకటతేజోవిశేషంబు బాలసూర్య, సృష్టి గావింప నయనసంతుష్టి గాఁగ
నరుగుదెంచుచు నున్నవాఁ డభ్రవీథి, నితఁ డెవ్వాఁడు దివిజపూర్ణేందువదన. 10

క. అని యడిగినభూసురునకు, గనుసన్నయొనర్చి దేవకాంతామణియున్
మునికుంజరుం డెఱింగెను, తను రంభగ నతని విప్రతనుజాతునిగన్. 11

ఉ. భూసురపుంగవుండు మునిపుంగవుఁ గన్గొని యీతఁ డెవ్వఁడో
కా సురకాంత యంచుఁ బలుకం గనుగిటె స్వనామగోపనే
చ్ఛాసముదీర్ణతన్ దివిజసంయమియున్ దెలిసె న్రతోత్సవా
భ్యాసుల సంతతోక్తిపరిహాసుల వారలమర్మకర్మముల్. 12

వ. అప్పుడు నారదుండు తనమనంబున. 18

క. ఇది నాఁటనుండి యీతని, మదనక్రీడావిశేషమధురిమగుణసం
పద వీడి రాదు నిష్ఠర, సదనమునకు ధాత్రి విడిచి సతతము నారా. 14

ఉ. ఉండిన నుండనీ యితనియొద్ద మనోభవకేళిలోలయై
యుండఁగ మన్న నెంత యిఁకదుర్గుణదూషిత గాక మా కయో
దండ మనంగరాదె వెసఁ దానును వాఁడును వచ్చి కైతవో
ద్దండత చూపఁగాఁ దగునె తాపసముఖ్యులతోడ దుష్టతన్. 15

శా. కానీ దీనికిఁగా నొకానొకప్రసంగం బింద్రునొద్దన్ వచో
నూనప్రౌఢిమఁ జెప్పి కొంతకలహంబుం బెంచఁ జోటుండఁగా
నానాభూముల కేగ నేటికి వృథా నాకంబు చేరం జనం
గా నిట్టిప్పుడె వేళ యంచు జనియె గ్గౌతూహలాభ్యున్నతిన్. 16

వ. అంత నక్కాంతాతిలకం బాతనితో ని ట్లనియె. 17

ఉ. ఎక్కడివాఁడ వోయి యొకయింత యెఱుంగవు బుద్ధికౌశలం
బెక్కడ కేగె నాలుకవయి స్సువృగింజయుం సాననట్టి బ
త్రిక్కరి నారదుం డతఁడు దైవతమార్గమునందు నేఁగఁగా
నక్కట నన్నుఁ జేర్కొనితి వాఁతఁడు విన్న ననర్థమొందడే. 18

క. ఆతఁడు విన్నప్పుడె పురు, హూతుఁడు వినుటయును బుద్ధి నూహింపు శచీ
నేత విని నేని వెత యగు, చేఁతయె కాఁ జెలిసికొనుము సిద్ధము గాఁగన్. 19

గీ. మనము చేసినసుకృతసంపద నతండు, వినక పోయిన బ్రదికితి మనఘువర్య
విన్నయప్పుడె యొకకీడు వెదకుఁ గాని, మాని వెట్టినతంత్రంబు గానలేఁడు. 20

క. ఆమాట విని యొకించుక, భూమీపతి నవ్వి మానిపుంగవ కరుణా
ధాముఁ డగు నారదునకే, భామామణి యింత యేల భయపడియె నొకో. 21

వ. అని యడిగిన ధర్మశీలునకుఁ బులహుం డి ట్లనియె. 22

సీ. దివిజకాంతామణి యవనీస్థలంబున కరుదెంచు టపరాధ మాన కాద?
యదియునుంగాక మోహావేశమున మర్త్యు ననుభవించుట నేర మాన కాద?
యింతమాత్రమె చాల కేప్రొద్దు వాకిలి ననుకూల యాట తప్పౌన కాద?
యది కారణంబుగ నమరేంద్రు సేపకు నరుగమి యాగడం బౌన కాద?

గీ. చూడుమా యెన్నివిధములఁ జూచికొన్న, రంభయెడ దుండగమె ధరారమణవర్య
యది యెఱిఁగి చేరరాదయ్యె నమరమాని, కొండెగానితనానకు గురువు గాన. 23

గీ. భూసువర్వ్వన కొకనాఁడ పోయి కౌఁగి, లిచ్చి రమ్మని పంపినాఁ డింతె కాని
సంతతము వానితోఁ గేళి సల్పుమనుచుఁ, బనిచెనే తన్ను లోకైకభర్త యైన. 24

క. ఈమాటలు ముని దివిజ, స్వామికి వినిపించెనేని జననాథ యతం
డే మని శాసించునొ యని, యామాసిని యతని కంత యలికెం జుమ్మీ. 25

వ. ఇది యిట్లుండె నట నారదుండు చని యెదుట హాహాహూహూముఖ్యవిఖ్యాత
గాయనగేయనవీనమాధురీఝరీతరంగనినదాయమానమేనకాద్యప్సరగపాత్రవిచిత్ర
కంకణఝణఝణత్కారచామీకరమేఖలాకింకిణీఘుళఘుళనూపురకలకలధ్వనులచే సం
తసించుచు సంతతవందమానత్రయస్త్రింశత్కోటిదేవతాసంసేవ్యమానుండై రత్నసిం
హాసనంబున నాసీనుం డై యున్నసహస్రలోచనుం గాంచి నిలిచిన. 26

క. మునినాథుఁ గాంచి సురపతి, ప్రణుతసమారాధనార్ఘ్యపాద్యాదివిధు
ల్వినయమున నొసఁగియర్హా, సనమునఁ గూర్చుండ నునిచి సలలితబుద్ధిన్. 27

క. మునియనుమతిఁ దానుచితా, సనమునఁ గూర్చుండి సత్ప్రసంగంబున నో
యనఘాత్మ యెచటి కరుగుచుఁ, జనుదెంచితి రిటకు నాదుజన్మఫలమునన్. 28

క. అన విని ముని దరహసితా, ననమున సురలోకనాథ నానాదిశలం
జని భువిని బత్త్రమొక్కటి, గని వచ్చితి మీకుఁ దెలుపఁగాఁ బనిగలనై. 20

క. మునినాథ యేమిచిత్త్రము, గనుఁగొంటివొ యానతీయఁ గదవే యనిన
న్వినవోయి నముచిసూదన, యనిమిషతరుణీలలామ యవనీస్థలిలోన్. 30

క. అలనాఁటనుండి ద్విజునిం, గలగొని యిట రాక యుండెఁగా దానికి నా
యిలవేల్పే యిలువేలుపు, బలభేదన యేమిచెప్పఁ బనియున్నదిఁకన్. 31

క. సురతనయులసురభోగము, నిరసింపఁగ వింటి దాని నేమనఁ గల మో
సురనాథ నిన్న యనవలెఁ, బరిపాలన యిట్లు చేయఁ బఱపితి వనుచున్. 32

గీ. కాన నీభోగసంపద ఘనము నచట, సొంపు పెంపును రంభకు నింపు పుట్ట
దనుచుఁదోఁచుచు నున్నదోయనిమిషేంద్ర, మానవులమీఁదియధికసమ్మదము చూచి.

చ. మననలకూబరాదు లవమానము నొందెద రంచు నాఁడె యో
యనిమిషలోకనాథ యది యాధరణీసురపుత్త్రుతోడ నా
డినవచనంబు లెల్లఁ బ్రకటింపను నట్టివి బైట పెట్టఁగా
మునులకు మాకు నేల విను మోహముగా కది దానిపాపమే. 34

చ. అన విని వజ్రి మండిపడి యకా నవు నారద యుద్ధురాత్మురా
లని మిషలోకభోగభర మల్పముగాఁ దలపోయ కున్న న
మ్మనుజుని బాయ కున్నె బళి మంచిది దానికి నేన గర్వముం
బెనిచితి నిన్నినాళ్లు నిఁకఁ బెద్దఱికం బొకయింత కుంచెదన్. 35

ఉ. ఓమునిసార్వభౌమ సరసోక్తులబాపనిమిండగాసి తా
నే మని నింద సేసె జగదీడితరూపవిలాససంపదు
ద్దామశరీరులం ద్రిదశధామకుమారుల లంజసాని నే
ర్పో 'మనస శ్శునాం ఘృత మరోచక' మన్పలు కాచరించునే. 36

సీ. యజ్ఞతంత్రములందు హవిరన్నములచేతఁబుంఖీభవించినపొట్టక్రొవ్వు
జగదేకసౌందర్యచాతుర్యములచేత దుర్వారతర మైనగర్వరేఖ
సురతనూజులతోడిసురతసంసర్గచే గందళించినమహానందగరిమ
నిపుణత దీపించునృత్యవైఖరిచేతఁ బెంపావహించినపెద్దఱికము
గీ. సరససంగీతసాహిత్యపరిచయమును, బ్రథిమ చెందినబహుమానపాటవంబు
కొంత దివ్యులలోపలఁ గొఱఁతపడఁగఁ, గొఱఁత వేయింతుఁ గను దీనికొఱకుదాని.

వ. అని పల్కి నవసరంబున.

సీ. మోవిపైఁ గనిపించుముసిఁవాఁడిపలుకొక్క లాగుఁ జిన్నికెంపులసొంపుఁ జూప
జెక్కులపై జాఱెడి చెదరుకుంతలములు మకరికాపత్రసంపద వహింప
జిగిగుబ్బచన్నులఁ జిటులుగందపుసరుల్ జలుగుఁ బయ్యెదలోనఁ జెంగలింప
నలువొందునునుమేని నవనఖాంకురములు బాలేందురేఖల వస హసింప
గీ. జాఱుఁగొప్పున ముడిచినజాజివిరుల, తావితనతోడియచ్చరతరుణిఁ బోండ్ల
వైశ్యకల్పప్రసూనసౌగంధ్య మడఁప, రంభ చనుదెంచె దేవతారాజసభకు. 39

గీ. వచ్చి భయభక్తు లెసఁగంగ వాసవాదు, లైనపెద్దల కొకపాటి యానవంబు
వంచి మడిసందులను హస్తవారిజంబు, లిడి యొకించుక వెనుకకు నేగి నిల్చె. 40

క. తనజాడ లన్ని యచ్చటఁ, గని వచ్చినయట్టివానికంకీరవు న
య్యనిమిషసంయమిఁ గని య, య్యనిమిషలోచనకు హృదయ మట్టిట్టయ్యెన్. 41

ఉ. అప్పుడు వాసవుండు కడు నాగ్రహ మొప్పఁగ నత్తలోదరిం
దప్పక చూచి నిన్ను వసుధామరసూతికిఁ గొంగిలిచ్చి నే
నప్పుడ రమ్మ టంటి హరునాజ్ఞ యలంఘ్యము గానఁ గోర్కె మై
నెప్పుడు వానితోడ మది నిష్టము సల్పుచు నుండు మంటినే. 42

క. ఏమీ వరచామీకర, భూమీధరకటకకుంజపుంజక్రీడా
సామీచీన్యము మానవ, ధామవిహారంబుఁ బోలదా దుష్టమతీ. 43

గీ. చంచలింప కిట్టి సాహసకృత్యంబు, చేసినావు గాన నోసి పోయి
భయదరూప మైన పాషాణ మై పుట్టు, పల్లవుఁడు వసించుపట్టణమున. 44

క. అని శాప మొసంగిన య, య్యనిమిషవిభుఁ జూచి రంభ యత్యంతభయం
బున సాగి మ్రొక్కి కరుణా, జనకంబుగఁ బలికె నముచిసంహారకుతోన్. 45

ఉ. ఈమహనీయశాపమున కెయ్యది యంతము దెల్ప వయ్య యో
యామరలోకనాథ సదయంబుగఁ జూడఁగదయ్య యోశచీ
వామదృగీశ నాకలుషవర్తన మెన్నకు మయ్య యోసుర
స్వామి యటంచు వే పగల సన్నుతి సేసిన నార్ద్రచిత్తుఁడై. 46

క. రమణీ తప్పదు నావా, క్యము పాషాణత్వ మొందు మది యెన్నటికిం
దుమురై ధరణీస్థలిఁ బడు, నమరఁగ శాపమును నాఁటి కంతము నొందున్. 47

వ. పొమ్ము ధరిత్రినిం బుట్టు మని నియోగించి కొలువు చాలించి శచీకాంతుఁ డంతః
పురంబున కరిగె సురగరుడోరగాదు లందఱుఁ దమ నివాసంబులకుఁ జనిరి తదీయ

విద్వేషిణు లగుకలభాషిణులు కొందఱు సంభ్రమానందులై గృహంబునకేగి తదీయ సఖు లగు సరోజముఖులు గొందఱు వచ్చుచు వెంటన చనుదెంచి రప్పుడు రంభ దుఃఖితాంతరంభ యై వారల మగుడించి పుడమి కేతెంచి నిరంకుశునిం గాంచి శోకభరం బాపలేక.

చ. జలజముఖీనవీనసుమసాయకుముం దటు మందరామరా
చలపరిమాణ మైనబిగిచన్గవ యూర్పులఁ బిచ్చలింపఁగా
సొలసక యేడ్చె గాఢతరశోకతటాకము చాల నిండి రెం
డలుగులఁ బాఱె నో యనఁగ నశ్రుకణంబులు జాఱఁ గన్నులన్. 49

వ. ఇవ్విధంబున నివ్వటిలునెవ్వగల నేడ్చుపథూమణిం జూచి యతం డి ట్లనియె. 50

చ. నెరయ విషాదహేతువుగ నీ తెఱఁగన్నుల నశ్రుబిందువు
ల్గారఁగ నెఱుంగ మెన్నఁడు కుతూహలకారణబాష్పజాలము
ల్గురియుచుంటి కాని నేఁడు కనుఁగొల్కులవెంబడి నశ్రుపూరము
ల్వఱదలు గట్టి నేడ్చెదవు వారిజలోచన యోర్పుతింపవే. 51

చ. తలఁపున మాటలం బ్రియలఁ దామరసేక్షణ నిన్నె కాని యే
పొలఁతుల నొల్ల నీనిజము పుష్పశరాసనుఁడే యెఱుంగు మొ
క్కలమున నున్న నేరము లొకానొకనాఁడును జేయ వీయెడ
న్నెలియవు శోకహేతువు వినీలశిరోజ యెఱుంగఁ జెప్పవే. 52

క. అని యడిగినభూసురునకు, ననిమిషవేశ్యాలలామ యాద్యంతంబు
న్వినిపించి మగుడ నేడువఁ, దనదుప్పటి మొగము దుడిచి తగ ని ట్లనియెన్. 53

ఉ. ఇంతె కదా లతాంగి మఱి యేమొ యటంచు విషాద మొందితిం
జింతిల నేల యిప్పునికి శీఘ్రము శాపవిముక్తి చేసెదన్
అంతొనరింప కీక్షణమ తావయి నిల్వుము భీకరంబుగా
నెంతయు నిష్ఠురంబు కడ నేన యెఱుంగుదుఁ బైవిచారమున్. 54

చ. అన విని శుష్కహాసవదనాంబుజ యై సురకాంత పల్కె నో
యనుపమరూప నీమహిమ లట్టివ యోఁగద శాపమోక్షణం
బొనరఁగ నెట్లు చేసెదవొకో యొకయింత వచింపరాదె నా
మనము విషాద మార్చ యొకమాటకు నంటెవొ లేక తథ్యమో. 55

వ. అని పల్కిన నతండు. 56

గీ. అతివ మాట యొకటి యవ్వల నొనరించు, చేఁత యేది యైనఁ జెప్ప నేల
మాటకన్నఁ జేఁత మట్టు గాకున్నను, జేఁత ననుసరించి చెలఁగ వలదె. 57

క. నీవీమాటకు సందే, హావిర్భావంబు నొందిన సబల కఠో
గ్రావంబై పుట్టుము నా, నావెలఁదియు నట్లు చేసె నాపురముకడన్. 58

క. శతతాళదఘ్న మగున, య్యతులగ్రావమ్ముఁ జూచి యప్పుడు భయసం
గతు లై యాశ్చర్యసమా, యతు లై గజగజ వడంకి రచ్చటిజనముల్. 59

క. ఆదిరా యౌన్నత్యభరం, బిదిరా విస్తారగరిమ వీక్షింపఁగ ని
ట్లిదిరా కాఠిన్యగుణం, బదిరా యిది కొండ గాక యశ్మమె తలఁపన్. 60

సీ. అస్మదాదులతోడ నాకృతి దాల్చినభాగ్యదేవతయొ యీప్రస్తరంబు
కాక లోకం బెల్లఁ గబళింప వచ్చినయాదిశక్తియొ యీమహాదృషత్తు
బలిసద్మరంధ్రంబు వెలువడి యెగసిన యురగేంద్రుఁడో యీదృషోపలంబు
దుస్సహానిలగతిఁ దునిసి రాలినకాంచనాద్రిశృంగంబొ యీయశ్మరాజ
గీ. మీసమున్నతశిల నీరజాసనాండ, సవనసంస్థాపితోజ్జ్వలస్తంభ మొక్కొ
యీభయంకరపాషాణ మినజబాహు, దండకలితసముద్దండదండ మొక్కొ. 61

వ. అని యనేకప్రకారంబుల వితర్కించి యిది మహాదుర్నిమిత్తంబు గాని వేఱొండు గాదని నిర్ణయించి నిజనివాసంబుల కరిగి రంత దైవవశంబున. 62

ఉ. మందరధీరుఁ డన్యనృపమర్దనుఁ డాపురమేలురాజు శ
త్రుందముఁ డొక్కనాఁడు పరితోషభరంబున మంత్రులెల్లఁ జూ
డం దగ దన్న మానక హఠాత్తు హయోత్తమ మెక్కి డెక్కి వ
చ్చెం దురుఘీలు కొన్ని తన చేరువ రా నుపలంబుఁ జేరఁగన్. 63

క. చనుదెంచి నయనగోచర, మును వాగ్గోచరము గాక భువనాద్భుత మై
తనరుబలుఱాయిఁ గనుగొన, జననాథునిమది కొకింత జడుపుదయించెన్. 64

చ. అపు డచ్చో నొకరావిచెట్టున మనోజ్ఞాకారసంపత్తికి
న్విపరీతం బగుబ్రహ్మరాక్షసుఁడు నుద్వేగాతిరేకంబున
న్నృపచూడామణి నావహించె సచివుల్నిర్విణ్ణు లై చూడఁగా
జపలాత్ముం గనిపెట్టి యుండుఁ గద యస్వాపంబులై యాపదల్. 65

క. ఒకలాగున మాటలు తొక, తొక లై వెడలంగఁ జొచ్చె దుడిదుడి నెందే
నొకఁడ చనఁ దొడఁగెఁ గన్నులు, పెకలించుక చూడ సాగె భీతి దలిర్పన్. 66

సీ. స్వప్నంబునం దైనఁ జాపల్య మెఱుఁగనిసార్వభౌమునకుఁ జంచలత తోఁచె
నేకాంతమున నైన హెచ్చుమాటలు లేనివసుధేశతిలకంబు వదరఁ జొచ్చె
బరిహాసమున కైన దరహాస మొందనినరనాథుఁ డూరక నవ్వఁ బూనెఁ
దలిరాకుఁబోఁడులొద్దను వికారము లేనిధీరుం డహేతువికారుఁ డయ్యె
గీ. సూనృతమె కాని నాలుకఁ జొనుపనట్టి, నాయకాగ్రణి దబ్బఱ ల్గూయ సాగెఁ
బసిఁడిసమ్మాళిగలు లేక పాద మిడఁగ, భరముపడురాజు బరిగాళ్ళఁ బఱవ సాగె.

క. అప్పుడు మంత్రులు కార్యము, దప్పెఁగదా యనుచు మెల్ల ధరణీనాథున్
గప్పుక చని రంతఃపుర, మెప్పుడు చేరెదమొ యనుమనీష దలంకన్. 68

సీ. కాలసర్పముఁ బట్టఁగడఁగుమాంత్రికులు నా నొడిసిన నొక్కింత యొడియఁ బాఱి
ఘనమదేభముఁ గట్టఁ జనెడుమావఁతులు నాఁ దిరిగినవెంటనే తిరుపుగట్టి
తీవ్రప్రవాహ మీఁదెడునీఁతకాండ్రు నా వెలిఁబోక కాక వెంబడిన పోయి
చిచ్చాఱ్పఁగాఁ బోవు చేర్వచుట్టములు నాఁ జుఱుకు దాఁకినఁ బోకమఱియుఁ గదిసి
గీ. యొకవిధంబున మంత్రులు యుక్తిచేత, బ్రహ్మరాక్షసనిర్వేశభరసుదుర్ని
వారబహువిధచేష్టావికారకరారు, రాజవరుఁ దెచ్చి రంతఃపురంబుఁ జేర. 69

గీ. తోడుకొని వచ్చి యన్యులు చూడకుండ, నొక్కయేకాంతగృహమున నుండఁ జేసి
పదిలముగఁ గానలులు వెట్టి వెదకివెదకి, మాంత్రికులఁ దోడితే నహస్మతిని వారు,

సీ. ఎంతమాత్రం బిది యీక్షణంబున లేదు బంతి గావించెదఁ బ్రజ్ఞ మీఱఁ
బూనిక నప్పటి పూరి మంత్రించెనే బొమ్మన్నఁ బోదె యీభూమి వెడలి
చూతుము గా పోవు బేతాళుఁ డైనను నాపేరు విన్న నిన్నాళ్ళదాఁక
దాని కేమాయె నెందాఁక నాలస్యము తెప్పింపుఁడు విభూతి తేటగలది
గీ. యనుచునొకనాఁడునొక్కొకఁడధికముగను,నించుకటుమించుగాఁబంతగించుకొనుచు
దశదిశాబంధనము చేసి ధరణినాథ, శేఖరునిఁ జేరి మాంత్రికశ్రేష్ఠులధిప. 71

సీ. నరసింహము జపింప నరసింహము జపించు నాదిభైరవమున కదియె నుడువు
శతరుద్రియముఁ బూన శతరుద్రియముఁ బూను హనుమజ్జపంబున కదియె చేయుం
నీలకంఠముఁ బల్క నీలకంఠముఁ బల్కు నంబాస్తవంబున కదియె నెఱపు
శ్రీరామముఁ బఠింప శ్రీరామముఁ బఠించు నష్టాక్షరిని నెన్న నదియె యెన్ను
గీ. వీరభద్ర మెన్న వీరభద్రమె తెచ్చు, శరభ మన్న నదియె సంగ్రహించు
మనుజనాథ కడమమంత్రంబు లాబ్రహ్మ,రాక్షసునకు నీళ్ళు ద్రాగినట్లు. 72

క. మొదలఁ గడుఁ బౌరుషస్థితి, తుది నేమియుం లేక జనులు దూషణ సేయన్
గదుపులు కదుపులు గట్టుచు, మదిలజ్జాపరతఁ జనిరి మాంత్రికు లధిపా. 73

సీ. ఐతిహాసికమాళి యనిపించు నొకవేళ నొకవేళ శుష్కతార్కికత నెఱపుఁ
బాణినీయపుఫక్కి వాదించు నొకవేళ నొకవేళ వేదాంత ముపచరించు
శ్రోత్రియాగ్రియవృత్తిఁ జూపించు నొకవేళఁ నొకవేళఁ గడుజ్యౌతిషికతఁ దనరు
సంగీతమాధురి చవిదేల్చు నొకవేళఁ నొకవేళఁ సుకవితాయుక్తి వరలుఁ
గీ. జదువునొకవేళఁ గావ్యము ల్సరసఫణితి, నుడువునొకవేళ మంత్రము లున్నర్ణ వేలు
సామవేదము నొకవేళఁ జదువుచుండుఁ, బ్రతిభమీఱఁగ నాబ్రహ్మరాక్షసుండు. 74

వ. ఇట్లు సకలమంత్రతంత్రంబులకు నసాధ్యం బైయా బ్రహ్మరాక్షసావేశంబు సంస్తంభింపక విజృంభించులాగు చూచి ప్రధాను లెల్ల నాత్మగతంబున. 75

ఉ. మొత్తఁగఁ జొచ్చె గౌరవసమున్నతి వాయఁగ భూతవైద్యులం
దొత్తుల మొత్తినట్లు కడుదుర్భరభావము నొంది భూమిపా
లోత్తముదేహముం బడలె నున్నను గార్యము లే దిఁక న్నివే
శోత్తరబుద్ధిఁ జెప్పఁ డొకబుద్ధివిశేషము పెద్ద లందఱున్. 76

వ. అని వితర్కించుకొను చున్నసమయంబున. 77

గీ. బ్రహ్మరాక్షసువార్త నిరంకుశుండు, విని మరుత్కాంతశాపంబు వెడలఁ ద్రోయ
నిదియె తఱి యంచు వచ్చె భూమీశమంత్రు, లున్నపనిలేక చింతించుచున్నకడకు.

క. వచ్చి నమస్కారం బని, యచ్చోఁ గలపెద్ద లెల్ల నాదరమునఁ జో
టిచ్చి వసింపఁగఁ జేయఁగ, నచ్చతురాననకులీనుఁ డనియె నృపాలా. 79

ఉ. దుండుడుకాఱి శాత్రవులదోర్బలసంపదఁ జక్కుచేసి ధా
త్రిం దనబాహుపీఠమునఁ దిన్నదనంబుగ నిల్పి భోగసం
క్రందనుఁ డై ప్రజ ల్వొగడ రాచఱికం బొనరించునట్టిశ
త్రుందము నంతవానికిని దుష్టపుదైవము కీడు దెచ్చెనే. 80

గీ. సత్యసంధులఁ జేర్చునసత్యపరులఁ, ద్రోచు ననఘుల రక్షించు దుష్టకర్మ
గల్గువారల శిక్షించు ఘనులఁ బెంచు, హీనులను ద్రుంచు దయ నిట్టినృపతి కలఁడె.

వ. అని యనేకవిధంబుల మనుజనాథు వర్ణనము చేసి పిదప దైవంబుఁ దిట్టి తలంచిన
నా శోకదైవలీల గల దంచుం బల్కి మెల్లన శరీరంబు గగురుపొడవ. 82

మ. ఒకనిట్టూరుపు పుచ్చి కన్నుఁగవ నీ రుప్పొంగఁగా నాపలిం
చి కరాబ్జంబులు మీఁది కెత్తి తనుయష్టిం గంప మేపాఱ నిం
చుక యాలాపము చేసి వెక్కసముగా శోకించి శోకించి వేఁ
డుకొనంగా నొకకొంతసేపునకు నాటోపంబు సంధిల్లఁగన్. 83

గీ. ఇపుడు పుట్టినపాషాణ మెల్లఁ గొట్టి, తుమురుగాఁ జేసి ధరణిపైఁ దూరుపెత్త
రాజుఁ బట్టినయాబ్రహ్మరాక్షసుండు, విడుచుఁగాని మఱేమిట విడువఁ డనిన. 84

క. ఇదియా నిది గాదనియెడి,సదమలబోధంబు లేక సచివావళియా
నిది మంచికార్య మనుచు, న్నది నెన్న విపత్తి మతికి మతికిం బొందెన్. 85

గీ. రాయి దిగులంగఁ గొట్టిన రాజునొడలి, బ్రహ్మరాక్షసుఁ డేగునే పార్థివేంద్ర
ధరణిపైఁ 'బృష్టతాడనా ద్దంతపతన', మనిన పరిహాసవాక్యము సార్థమయ్యె. 86

వ. ఇట్లు నిశ్చయించి వారు సకల భూప్రజల రప్పించిన. 87

క. శతతాళదఘ్నమగున, య్యతులగ్రావంబుఁ జూచి యఖిలగ్రామా
గతులైనమానవులు తమ, శ్రుతసాధనవిధులచేతఁ జూర్ణము సేయన్. 88

సీ. గబ్బిగుబ్బలమీఁది కస్తూరికాపంక మాణిముత్తెపుఁజేర్లఁ నంటుకొనఁగ
జాళువాబంగారు జలపోతకుచ్చుపై నొడిదారములకాంతి జడికొనంగఁ

గులుకుఁ జెక్కులలోన గురివెందతాటంకరోచులు దాఁగిలిముచ్చులాడ
నుడురాజు చెంగట నున్నరోహిణిమాడ్కి మోముపై ముంగరముత్య మలరఁ
గీ. కాలఘనకల్పకైశికాకల్పకల్ప, పుష్పగంధంబు చెక్కుల బుగులుకొనఁగ
వెలఁదిపాషాణచూర్ణంబు వెడలి నాఁడు, కడలిలోపలఁ బుట్టినక్రమము దెలిపె.

వ. ఈరీతి నన్నాతి రాతిపొడి వెడలి నిలిచిన సకలజనంబులు తమమనంబుల. 90

సీ. జొటజొటఁ గురియునో జుంటితేనియ మేని నొడవునో జాబిల్లికొదమ నుదుట
విసరునో శృంగారరసవృష్టి కొప్పునఁ దొలఁకునో యమృతంబు పలుకులందు
రాలునో కుముదపత్త్రములు చూపులయందు వెడలునో సింగిణివిండ్లు బొమల
వెళ్ళఁబెట్టునొ పూర్ణవిధుకాంతి మొగమున దిగఁబారునో పైఁడితెలివి మేన
గీ. వెడలఁ బొంగునొ చెక్కుల విమలరత్న, దర్పణద్యోతనిగనిగల్ తఱచు గాఁగ
జోడుకూడి చెలంగునో చూడఁ జూడ, గబ్బిగుబ్బలఁ గోడెజక్కవలకవలు. 91

ఉ. గుత్తపు గుబ్బలాఁడి సుమకోమలి ముద్దులగుమ్మ మల్లెపూ
గుత్తి మెఱుంగుఁదీఁగె లతకూన మనోజురవాళి జాళువా
ముత్తెపుఁగోల చంద్రకళ మోహనమంత్రము కాంతిరాశి యీ
పుత్తడిబొమ్మ యెకరణిఁ బుట్టెనొకో యుపలంపుధూళిలోన్. 92

సీ. జిలుఁగుఁబయ్యెద జాఱఁ జికిలిగుబ్బలకాంతి దిగఁబారఁ దిశ లెల్లఁ దెలుపుపఱుప
నలవోక గాఁ జూడ నసమాస్త్రనిశితమార్గణపరంపర లోకరాశిఁ బడఁగఁ
గరపంకజము లూఁపఁ గనకకంకణఝుణనాదసంపద గుమానముగఁ జెలఁగ
బ్రతిపదంబున నూపురఝుళంఝుళవిరావమున మూఁగఁబడి హంసములు దొలఁగఁ
గీ. దనరు చాతుర్యధుర్యసౌందర్యరేఖఁ, దగిలి వీడనిచూపుల మగిడి డిగియ
రాక మర్త్యుల వెంటాడి రా నమర్త్య, నీరజాక్షి నిరంకుశుఁ జేర వచ్చె. 93

క. చనుదెంచి వచ్చి నిలిచిన, వనజేక్షణఁ గాఁగిలించి వసుధాసురనం
దనుఁడు నయనాంచలాశ్రులు, కొనగోరఁ దొలఁగ మీటుకొనుచుం బలికెన్. 94

క. నాకై లోకైకస్తు, త్యాకారము రాతిలోన నణఁగించి మనో
వ్యాకీర్ణశోకభరమున, నాకులపడి యుండవలసె నా తరళాక్షీ. 95

వ. అన విని యయ్యరవిందదళాయతాక్షి భూసురనందనున కిట్లనియె. 96

సీ. నలునకా శనిచేతియలఁత హరిశ్చంద్రమహిపాలమౌళికా మాలకొల్వు
రోహిణీభర్తకా రాహువుచేఁ బడుపాటు పంచసాయకునకా భస్మ మగుట
వనజసంభవునంతవానికా తలఁపోక పాకశాసనునకా బ్రహ్మహత్య
యరవిందనేత్రునకా బోయచేఁ జావు హరునకా భిక్షాటనావస్తి
గీ. ఘనుఁడు రామనృపాలునకా తలంప, నుత్కటంబైనపత్నీవియోగదుఃఖ
మెంతవారికి గాని మహీసురేంద్ర, కర్మ మనుభవనీయంబు గాక పోదు. 97

క. ఆపద లెవ్వరి కైనన్, బ్రాపింపక పోవు వానిఁ బాపఁగ మిగులన్
బ్రాపగుచుట్టము గలుగుట, పో పుణ్యవిపాకఫలము భూసురవర్యా.

ఉ. ఆపదకైనబంధుజన మక్కఱదీర్చుధనంబు రోగమున్
బాపఁగఁ జాలునౌషధము పాపవిముక్తినిఁ జేయుపుత్త్రుఁడున్
గోపమడంచుతెల్వి బుధకోటికి మెచ్చగువిద్య దీనసం
తాపముఁ జూడలేనిదయ దైవవశంబునఁ గాక కల్గునే. 99

గీ. నాకు నినువంటి వినయనిర్ణయధురీణు, పొందు గలుగంగఁ గాదె యోభూసురేంద్ర
పాకశాసనదత్తశాపము దొలంగె, పరతరం బైననిర్జరత్వంబు గంటి. 100

క. అని పలికి ధారుణీసుర, తనయాగ్రణి పూర్వమైనదయ తప్పకుమీ
నిను మఱవ నేనె పత్తున్, గనియుం గనకుండఁ గా నొకానొకవేళన్. 101

చ. వినయగుణోత్తరుండవు వివేకసమగ్రుఁడ వార్యకోటిలోఁ
ఘనుఁడవు నీతిశాలి వది గాక మనోహరమూర్తి వెంతయున్
వనితకు నిన్నువంటిమగవానికవుంగిలి గల్గుటల్ మనం
బునఁ దలపోయఁ బూర్వకృతపుణ్యవిపాకము గాక కొంచెమే. 102

క. తనువుం దనువుం గూడుట, ఘనతరసంసర్గఫలము గాదు తలంపన్
మనముల్ మనముం గూడుట, యనుపమసంసర్గమహిమ యపనిసురేంద్రా. 103

క. అది గాక మనకు మదియుం, మదియుంగలసినదియింక మఱపులు గలవే
ముద మొదపఁ బోయి వచ్చెదఁ, ద్రిదివంబున కనుచు రంభ దివికిం జనియెన్. 104

సీ. చామరగ్రాహిణీస్వర్ణకంకణఝుణ త్కారపోషితనటీకటకనినదుఁ
దనులతాముకుళమేధావిధాయక సౌర గాయకగేయసంకలితపులకు
ధవళసారసలసత్కాసారమతికారణాంబకాంబుజసహస్రాంచితాంగు
పర్ణితదోర్లతాస్వస్తికామరయోషిదభిరామకాంతిభాగుభయభాగు

గీ. నిర్జరాచార్యజల్పితనీతిశాస్త్ర, వచనకంపితమూర్ధపార్శ్వప్రదీప్త
రత్నమయకుండలప్రభారాజమాను, నింద్రుఁ జేరంగవచ్చెఁ బూర్ణేందువదన. 105

క. చనుదెంచి మ్రొక్కి నిలిచిన, వనితామణిఁ జూచె దివిజవల్లభుఁడు రవు
ల్కొనుకోపవహ్నికీలల, కును బొమముడి ధూమపంక్తి కొదువం దీర్పన్. 106

వ. ఇవ్విధంబునఁ గోపోద్రిక్తంబుగాఁ జూచి యిట్లనియె. 107

గీ. లంజ విటుఁ డొనర్చులాలనభరమున, మఱచె నేమొ కాక మమ్ము లక్ష్య
పెట్టదో ప్రభావపేశలత్వమున లే, కున్నశాపభీతి నొందకున్నె. 108

వ. అని రంభ నుద్దేశించి. 109

గీ. తొలుతఁ జేసినట్టిదుష్టకర్మంబున, సంగ్రహింపరానిశాప మొంద
సద్రసంపునడకఁ జరియింపు మిపుడైన, మగువయోజ మాన మందుగలదె. 110

క. భూవలయంబునఁ బలుగా, కై వెలయుము టన్న విభవమూసపడి దివిన్
నీ వెంతచుట్టఁబెట్టినఁ, బోవునె శాపంబు భోగమునఁగా కబలా.

క. అని కోపగించి పల్కిన, యనిమిషవిభునకును మ్రొక్కి యది వినిపించెన్
వను శపియించుట మొదలుగ, ఘనతరశాపోపశాంతి గడపల గాఁగన్. 112

క. ఓహో యింతయ పాయస, మోహితుఁడా విప్రసూతి యటుఁగా కున్నన్
సాహసికుఁడై జయించునె, యాహా నెయ్యంబుతోడ హరు జూదమునన్. 113

మ. సొగటాలాడి హరుం జయించినజనస్తోత్రవ్యచారిత్రుఁడా
జగతీదేవకుమారుఁ డాతనికి నీశాపంబు వారించు టెం
త గణింపం గనుఁగో మునుం బొదవె నద్ధాత్రీసురుం జూత మం
చు నిజశ్రేష్ఠము నెక్కి వచ్చె హరి యస్తోకోన్నతిన్ ధాత్రికిన్. 114

క. సురరాజు వచ్చెఁ జనుదెం, చిరి తమవాహనములు చెలఁగఁగ విద్యా
ధరగుహ్యకాప్సరసకి, న్నరకిటియక్షసిద్ధనాకనివాసుల్. 115

వ. అట్లు చనకుం బ్రసన్నుఁడైన దేవేంద్రునకు దండప్రణామంబులు చేసి యాభూసుర
నందనుండిట్లనియె. 115

సీ. బలవృత్రనముచిజంభపులోమముఖదైత్యవన వహ్నిహేతి యెవ్వానిహేతి
చిత్రసంగరజయశ్రీకరగ్రహణ నిర్వహణవిహస్త మెవ్వానిహస్త
మనఘకర్మాయాతఘనతరైశ్వర్య నిర్వ్యథపుణ్యలోక మెవ్వానిలోక
మసమానకారుణ్యరసపక్వలోచన వనజనికాయ మెవ్వానిలోక

గీ. మమరవనసమధ్యకేళిసౌధాంతరాళి, వర్ణ్యతరసంప్రచరణ మెవ్వానిచరణ
మట్టిలోకైకవందితు నప్రమేయు, నిన్ను వర్ణింపఁగా నేర్తునే సురేంద్ర. 117

శా. వంశారణ్యముఁ గాల్చు పావకుగతిన్ వర్ధిష్ణువై విద్విష
ద్వంశారణ్యము నిర్దహించు భవదుద్దామప్రతాపాగ్ని శీ
తాంశుస్ఫూర్తులు సంశ్రితావళికి నీయాకారరేఖల్ త్రయ
స్త్రింశత్కోటిసుపర్వనాథుఁడవు కీర్తింపన్నినున్ శక్యమే. 118

గీ. తగఁ బరాగము గప్పినతమ్మికొలను, మాడ్కి హరిచందనాలిప్త మగుచు వేయుఁ
గనులతో నొప్పు నీయుదగ్రప్రదీప్త, తనువుఁ గీర్తింప నేర్తునే యనిమిషేంద్ర. 119

వ. అని యనేకప్రకారంబులం గీర్తింప నన్నిలింపసార్వభౌముండు. 120

ఉ. మెచ్చితి నీప్రవీణతకు మేలు ధరాసురవర్య వేఁడుకో
మ్మిచ్చెద నీకభీష్ట మన నెంతయు సమ్మద మంది వాంఛితం
బిచ్చెద వేని నా కనిమిషేశ్వర యీధరణీతలేశ్వరున్
సచ్చరితాగ్రగణ్యు గ్రహసంభృతు నిగ్రహుఁ జేసి కావవే. 121

చ. అన నిది యెంతమాత్రము ధరాసురనందన వేఁడు మింక నొం
డనుపమ మైనకోర్కి యన నాబలసూదనుతోడ బ్రాహ్మణుం

డనిమిషలోకనాథ విబుధాబ్జముఖీమణి రంభపట్టునన్
జన దభిలాష మేమియుఁను సారసగంధిని నా కొసంగవే. 122

ఉ. నా విని నవ్వి యవ్విబుధనాయకుఁ డిట్లను విప్రసూతితో
నోవిటసార్వభౌమ వికచోత్పలలోచన రంభ నిత్తుఁ గా
కావసుధాస్థలిన్ దివిజకాంతల కుండఁగరాదు వచ్చుచుం
బోవుచు నుండు భూతలికి భోగముఁ జేకొను పూర్వరీతిగన్. 123

వ. అని యనేకదండప్రణామంబులు సేసి నిలిచిన. 124

శా. రింఖాపాత్రమునం జదల్ గదల నిర్విచ్ఛేదవారానిల
ప్రేంఖద్వ్యాతపరంపరల్ దెసల నాభీలంబుగాఁ బర్వవై
శృంఖల్యంబునఁ బట్టిపల్లవుసిరుల్ చేర్వార నుచ్చైశ్రవః
కంఖాణంబు గదల్చె వాసవుఁడు దిక్పాలాదిసంసేవ్యుఁ డై. 125

సీ. అప్పు డారాజు భూతావేశనిర్ముక్తదేహుఁ డై కాంతిసందీప్తుఁ డయ్యెఁ
దదనంతరమున రత్నంబుల నభిషిక్తుఁ జేసిరి మంత్రులు భూసురేంద్రు
నాపిమ్మట నృపాలకాంతగపురస్త్రీలు తమతమసొమ్ము నెంతయు నొసంగి
రటుతరువాత దేవాంగనామణి యగు రంభ యేతెంచి సంరంభ మొదవ

గీ. గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చె యోగుణసముద్ర, నీకతన శాపమోక్షంబు నాకుదొరకె
నీవలన నచ్చరలలోన తేవగంటి, నిన్నుఁ గూరిచి హరియు మన్నించె నన్ను. 126

క. వినవోయి నిరంకుశ నీ, కును నాకును లోకభర్త కూర్చినయిష్టం
బునఁ బాయ మని యెఱుంగుము, చనియెద నిప్పటికి మగిడి చను దెంతుఁ జుమీ. 127

క. అని యనిమిషభామిని వో, యినపిమ్మటఁ దల్లిదండ్రు లెంతో సంతో
షనితాంతహృదయులైనపు, త్రునిఁ గౌఁగిటఁ జేర్చి పులకధూర్వహతనులై. 128

క. తనయా నిన్నింత నయా, ఘ్న్యుని ప్రాప్త మెఱుంగ లేకయొకమానవమా
త్రునిఁ గాఁగఁ జూచి నిరసిం, చినయపరాధంబు నారసి క్షమింపఁగదే. 129

సీ. ఒకనికి శక్యమే యురగభూషణుతోడ నలఘుచాతురి జూద మాడి గెలువ
గెలిచెఁ బో యొకనికిఁ దెలియునే సామాన్య రమణుల నడుగక రంభ నడుగ
నడిగెఁ బో యొకనికి నలవియే సురకాంతలాలించి భూమి నిల్లాలిఁ జేయఁ
జేసెఁ బో యొకనికిఁ జెల్లునే చిరభోగ్య మగునింద్రశాపంబు నపుడె మాన్ప

గీ. నీకుఁ దక్కఁగ వికచనాళీకలోచ, నామనోహరదేహసౌందర్యధుర్య
తానివారితశీతలధామసోమ, ధరకృపాపాత్రపుత్ర కందర్పదర్ప. 130

క. అని వినుతి సేయుజననీ, జనకుల బహుళార్థములను సంతుష్టులుగా
నొనరించి రంభయనుమతిఁ, దనయంగనయందు సునయతనయులఁ గాంచెన్. 131

వ. మఱియును నతండు వృషవాహనపదధ్యానాసక్తమానసత్వపరాయణపరిప్రాప్తవిజ్ఞాన
పాటవంబున నేకవాక్యప్రతిష్ఠాపనాచార్యుండును ద్విజవంశపావనుండును త్రివర్గనిర
తుండును జతుర్వేదపరాయణుండును బంచశరాకారుండును షట్శాస్త్రపారీణుం
డును సప్తాశ్వతేజుండును నష్టభోగసంపన్నుండును నవనిధానసంపన్నుండును దశదిశా
పూరకకీర్తిమండలుండును నై చెలంగె. 132

క. ఎటువంటివిచారాచారున, కెటువంటిజగత్ప్రసిద్ధి యొఱఁగితె రాజా
యటుగానఁ బూర్వపుణ్యో, త్కటభావం బల్పునైన ఘనుఁగావించున్. 133

చ. అని ముని ధర్మశీలవసుధాధిపమౌళికి నేర్పరించిచె
ప్పినకథ బాల్యచాపలము పెంపున స్వామికి విన్నవించితిన్
జనుఁడు బాలుఁ డాడునపశబ్దవచోనివహంబుచేత నె
మ్మనమున మోదమందుక్రియ మామకవాక్కుల సంతసిల్లుమీ. 134

మ. మదనధ్వంసక తారభూమిధరధామా ధామధామాక్షసం
మదసంధాయక దివ్యనామ నిజవామావామవామాంగ దు
ర్మదదంతావళదానవప్రవరభీమా భీమభీమత్వసం
పదగారీకృతదుష్టదైత్య ధృతసోమా సోమసోమేశ్వరా. 135

శా. భస్మోద్ధూళితదేహపోషణకళాపారీణ వారాకరా
కస్మాదుద్ధితకాలకూటవిషదిగ్ధగ్రీవ పాదాంబుజా
తస్మర్తృప్రజకల్పభూజ కరుణాధన్యేక్షణా సేవమా.
నాస్మత్స్తోత్రకమత్తనూభవకనాగాఖ్యాంకలింగాహ్వయా. 136

క. అతులతరసోమవార, వ్రతనియమధురీణహృదయవారిజ సాధ్వీ
శతవినుత చెన్నమాంబా, ప్రతిదినసంసేవ్యమానపదపంకేజా. 137

గద్య. ఇది శ్రీమత్కాళీవరప్రసాదలబ్ధవర్ణవర్ణనీయకవిత్వతత్త్వధౌరేయ పెదలింగ
నార్యగర్భార్ణవపూర్ణిమాత్రేయ గురువరాచార్యపదారవిందమిళిందాయమానమానస
సకలవిద్వజ్జనవిధేయరుద్రయనామధేయప్రణీతంబైననిరంకుశోపాఖ్యానం బనుమహా
ప్రబంధమునందు సర్వంబుఁ జతుర్థాశ్వాసము.